


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 02 జనవరి 2022 సంపుటి: 03 సంచిక: 126 పేజీలు: 4 వెల: రూ 3-00


## వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు.. ప్రారంభించిన సీఎం జగన్





అమరావతి: గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. పెంచిన పింఛన్లను అవ్వాతాతలకు సీఎం జగన్ పంపిణీ చేశారు.నూతన సంవత్సర వేళ ఈ కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న ప్రతి అంశాన్ని అమలు చేస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో మరో హామీని నిలబెట్టుకున్నాం. అధికారంలోకి రాగానే తొలి సంతకం పెన్షన్‌పైనే చేశానని సీఎం అన్నారు.గత ప్రభుత్వం 36 లక్షల మందికే పెన్షన్ ఇచ్చిందని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులే పెన్షనర్లను ఎంపిక చేసేవారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ల సంఖ్య పెంచామని తెలిపారు. కుల,మత, రాజకీయాలకతీతంగా పెన్షన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 62 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని.. ఈ నెలలో కొత్తగా 1.51 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు జిల్లా ప్రత్తిపాడు చేరుకున్నారు. కాసేపట్లో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపును లాంఛనంగా ప్రారంభించనున్నారు. జీవన ప్రమాణాలు పెంపు, సామాజిక భద్రతకు రెండేళ్లలో అనేక కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం శనివారం మరో పెద్ద ముందడుగు వేసింది. ఇప్పుడు రూ.2,250 చొప్పున ఇస్తున్న పింఛన్ మొత్తాన్ని రూ.2,500కు పెంచింది. కొత్త సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ల పెంపు కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో లాంఛనంగా ప్రారంభించనున్నారు.అసరా కోరుకునే వారికి సామాజిక భద్రత కల్పించే పింఛన్ల అంశంలో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చూపించే ఉదారతను ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా ఉదహరించాల్సిందే.

?రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. అప్పట్లో రూ.75గా ఉండే పింఛన్‌ను 2006 ఏప్రిల్ 1వ తేదీ నుంచి రూ.200కు పెంచారు. 2008లో ఒకే ఏడాదిలో ఏకంగా 23 లక్షల మంది అవ్వాతాతలు, వితంతువులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేశారు. అప్పట్లో ఇదే విషయాన్ని కాగ్ రిపోర్టు సైతం పేర్కొంది.కొత్తగా పింఛన్ల మంజూరులో, లబ్ధిదారుల ఇబ్బందుల పరిష్కారం విషయంలో అప్పటి రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఉదారత చూపిస్తే, ఇప్పుడు వైఎస్ జగన్ ప్రభుత్వం కూడా అదే తరహాలో మేలు చేస్తోంది.

## ఇలాంటి వాళ్లంతా పేదలకు శత్రువులే: సీఎం జగన్



*మంచి చేస్తుంటే విమర్శలా.. పేదల కష్టాలు వారికి తెలుసా..?*
*విమర్శించే వాళ్లకు అభివృద్ధి కనిపించడం లేదా?*
*అభివృద్ధి గురించి ఆలోచించని పార్టీలు విమర్శిస్తున్నాయి*
*వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్*

గుంటూరు జిల్లా: మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపును శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నామన్నారు. నూతన సంవత్సర వేళ ఈ కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న ప్రతి అంశాన్ని అమలు చేస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో మరో హామీని నిలబెట్టుకున్నాం. అధికారంలోకి రాగానే తొలి సంతకం పెన్షన్‌పైనే చేశానన్నారు.“పెన్షన్ రూ.2,250 నుంచి రూ.2,500కు పెంచాం. సంక్షేమ పాలన వైపు అడుగులు వేస్తున్నాం. ఎవరైనా మంచి పాలన కోసం ఆరాటపడతారు. అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని గర్వంగా చెబుతున్నా.. మంచి చేస్తుంటే విమర్శించే వాళ్లు ఉన్నారు. నిరుపేదల కష్టాలు వారికి తెలుసా..? విమర్శించే వాళ్లకు మేం చేసే అభివృద్ధి కనిపించడం లేదా?. ఆర్థిక ఆధారం లేక అల్లాడుతున్న వృత్తులు చాలా ఉన్నాయి. అత్యధిక పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం మనదే. 62 లక్షల మంది ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వం కేవలం 36 లక్షల మందికే పెన్షన్లు ఇచ్చేది.మేం 62 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. ఈనెలలోనే కొత్తగా 1.51 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. గత ప్రభుత్వం పెన్షన్ కోసం రూ.400 కోట్లు ఖర్చు చేసింది. మన ప్రభుత్వం పెన్షన్ కోసం నెలకు రూ.1450 కోట్లు ఖర్చు చేస్తోంది. కరోనా సమయంలోనూ సంక్షేమ పథకాలు అందించాం. గత ప్రభుత్వంలాగా పెన్షన్‌లో కోత లేదు. కుల,మతం, రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తున్నాం. అర్హులందరికీ పెన్షన్ అందిస్తున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ అందిస్తున్నాం. పడిగాపులు లేకుండా ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాం. లబ్ధిదారులకు ఇబ్బంది ఏర్పడితే వాలంటీర్లను కలవాలి. అభివృద్ధి గురించి ఆలోచించని పార్టీలు విమర్శిస్తున్నాయి. కోర్టులకు వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారు. సినిమా టికెట్ల అంశంపై కూడా రాజకీయాలు చేస్తున్నారు. ఓటీఎస్ పథకంపై కూడా దుష్ప్రచారంచేశారు. ఇలాంటి వాళ్లంతా పేదలకు శత్రువులే. ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి చేస్తున్నామని” సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## కేక్ కట్ చేసిన సీఎం వైఎస్ జగన్



తాడేపల్లి: నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి నివాసంలో కేక్ ఏర్పాటు చేసిన మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు సీఎంతో కేక్ కట్ చేయించారు.ముఖ్యమంత్రికి మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆదిమూలపు సురేష్, వెలంపల్లి శ్రీనివాసరావు, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, డీజీపీ గౌతమ్ సవాంగ్, ప్రభుత్వ చీఫ్ అడ్వైజర్ ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శులు సోలోమన్ ఆరోఖియా రాజ్, రేవు ముత్యాలరాజు, ఇంటెలిజెన్స్ ఛీఫ్ రాజేంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ సీహెచ్. ద్వారకా తిరుమలరావు, సీఎం స్పెషల్ సెక్రటరీ డాక్టర్ ఎం.హరికృష్ణ, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యన్నార్, ఇతర ఉన్నతాధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ తరపున సీఎంకి గవర్నర్ స్పెషల్ సీఎస్ ఆర్.పి.సిసోడియా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరం సందర్భంగా సీఎం నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి టీటీడీ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలు, టీటీడీ క్యాలెండర్, డైరీలను సీఎంకు అందించారు. దేవాదాయశాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టీటీడీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### పేదరికాన్ని కొలమానంగా తీసుకొని పింఛన్ల జారీ: పెద్దిరెడ్డి

అమరావతి: కొత్త ఏడాది నుంచి పింఛన్లు పెంచడం సంతోషించదగిన విషయమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.పింఛన్ల పెంపుపై ప్రతిపక్షాలు వెటకారంగా మాట్లాడుతున్నాయని ధ్వజమెత్తారు. వారి హయాంలో కేవలం 31 లక్షల మందికి మాత్రమే పింఛన్లు వచ్చేవని పెద్దిరెడ్డి గుర్తు చేశారు. జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే గతంలో



పింఛన్లు ఇచ్చేవారని, ఇప్పుడు అర్హులు అందరికీ ఇస్తున్నామని పేర్కొన్నారు. పేదరికాన్ని కొలమానంగా తీసుకొని పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం వైకాపా అని మంత్రి వెల్లడించారు. ఈ నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల మందికి పింఛన్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తుందని పెద్దిరెడ్డి వెల్లడించారు.”ఇచ్చిన మాట కోసం ఎంత దూరమైనా వెళ్లగల వ్యక్తి మన ముఖ్యమంత్రి. అధికారంలోకి వచ్చాక పింఛన్ పెంపుపై సీఎం జగన్ మొట్టమొదటి సంతకం చేశారు. ఇప్పుడు అది రూ.2,500కు పెరిగింది. సంక్షేమ పథకాల కోసం అర్హులు గతంలో ఎదురుచూడాల్సి వచ్చేది. ఇప్పుడు సంక్షేమ ఫలాలు లబ్ధిదారుల గడప వద్దకు చేరుతున్నాయి. కరోనా కష్ట కాలంలోనూ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది” అని సుచరిత పేర్కొన్నారు.


## సీఎం జగన్ పథకాలు సామాన్యమైనవి కావు: సజ్జల

అమరావతి: రాష్ట్ర విభజన జరిగిన ఐదేళ్ల తర్వాత చంద్రబాబు పాలనను ప్రజలు తిరస్కరించారని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు టీడీపీ పాలనను చీత్కరించి కొత్త ఆశలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీద నమ్మకంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని తెలిపారు.30మే 2019లో అధికారం చేపట్టి 2020, 2021 సంవత్సరాలను పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. 2020లో ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ విస్తరించిందని తెలిపారు. అప్పటికే టీడీపీ ప్రభుత్వం మిగిల్చిన రుణభారంతో రాష్ట్రం కుంగిపోయిందని.. కరోనా కూడా దెబ్బకొట్టిందని చెప్పారు.ఎన్ని సవాళ్లు ఎదురైనా వాటిని ఎదుర్కొని సీఎం వైఎస్ జగన్ మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను మొదటి ఏడాదిలోనే 95 శాతం అమలు చేశారని వివరించారు.

## నవభారత నిర్మాణంలో 2022 బంగారు పుట కావాలి..!

*నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు*

దిల్లీ: కాలగమనంలో మరో ఏడాది పూర్తయ్యింది.కరోనా కల్లోల పరిస్థితుల నుంచి ఇకనైనా బయటపడాలనే కాంక్షతో, కొంగొత్త ఉత్సాహంతో 2022కు స్వాగతం చెబుదాం. నూతన సంవత్సరాది సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా పలువురు రాజకీయ ప్రముఖులు ట్విటర్ వేదికగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త వసంతంలో కొత్త శిఖరాలను అధిరోహిద్దామంటూ ప్రధాని



సందేశమిచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల ‘మన్ కీ బాత్’ సమయంలో మాట్లాడిన ఓ వీడియో క్లిప్‌ను మోదీ షేర్ చేశారు. నవ భారత నిర్మాణంలో 2022 ఏడాదిని బంగారు పుటగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం పాటుపడదాం అంటూ పిలుపునిచ్చారు.

దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. మన సమాజం, దేశం నలువైపులా అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ఈ కొత్త ఏడాదిని ఉత్సాహంగా స్వాగతిద్దాం. 2022 ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, విజయం, శాంతిని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా

– రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

నూతన సంవత్సరం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. కొత్త సంవత్సరం అంటే కొత్త ఆరంభాల సమయం. కొత్త లక్ష్యాలు నిర్దేశించుకోవాల్సిన సమయం. తోటివారి పట్ల మరింత దయతో ఉండాలని సంకల్పిద్దాం

– ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హ్యాపీ 2022. ఈ ఏడాది ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నిండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా. అభివృద్ధి, శ్రేయస్సులో కొత్త శిఖరాలను అధిరోహిద్దాం. మన స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసేందుకు మరింత కష్టపడదాం

– ప్రధాని మోదీ

## కలిసికట్టుగా పనిచేస్తేనే.. మహమ్మారికి ముగింపు: డబ్ల్యూహెచ్‌ఓ




జెనీవా: కరోనా మహమ్మారి వెలుగులోకి వచ్చి మూడో ఏడాదిలోకి అడుగుపెడుతున్న క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్? జనరల్? టెడ్రోస్? అధనామ్? కీలక వ్యాఖ్యలు చేశారు?.దేశాల మధ్య అసమానతలను తొలగించి కలిసికట్టుగా పనిచేస్తే.. 2022లోనే ఈ మహమ్మారి అంతమవుతుందని అభిప్రాయపడ్డారు. ‘మహమ్మారి నుంచి ఏ దేశమూ బయటపడలేదు. అయితే కొవిడ్ కట్టడికి, చికిత్సకు అనేక నూతన సాధనాలు ఉన్నాయి. సుదీర్ఘ కాలం పాటు దేశాల మధ్య అసమానతలు కొనసాగితే.. మనం నియంత్రించలేనంతగా, కనీసం అంచనా వేయలేనంతగా వైరస్? ప్రమాదకరంగా మారుతుంది. అసమానతలకు ముగింపు పలికితేనే.. ఈ మహమ్మారిని అంతం చేయగలుగుతాం. కొవిడ్?-19 మహమ్మారి వచ్చి మూడో ఏడాదిలోకి అడుగు పెడుతున్న క్రమంలో.. ఈ సంవత్సరంలోనే దానికి ముగింపు ఉంటుందని భావిస్తున్నా. కానీ, మనం కలిసికట్టుగా పోరాడితేనే అది సాధ్యమవుతుంది’ అని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ప్రపంచం ఎదుర్కోబోయేది కరోనా ముప్పు ఒక్కటే కాదని టెడ్రోస్? వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు లక్షలాది ప్రజలు సాధారణ వ్యాక్సినేషన్?, కుటుంబ నియంత్రణ సేవలు, పలు అంటువ్యాధులు, ఇతర వ్యాధులకు చికిత్సలకు దూరమయ్యారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే తొలి మలేరియా వ్యాక్సిన్?ను పెద్దఎత్తున అందించాలని కోరారు. అత్యవసరంగా, పెద్దఎత్తున వ్యాక్సినేషన్? చేపడితే.. ప్రతి ఏటా వేలాది ప్రాణాలు కాపాడగలుగుతామని సూచించారు.’పోలియో నిర్మూలనలో ఇంకా పూర్తిస్థాయిలో విజయం సాధించలేదు. రెండు దేశాల్లో ఐదు కేసులు నమోదయ్యాయి. ఎబోలా, మార్బర్గ్? వంటి ప్రపంచవ్యాప్తంగా ఎదురయ్యే సవాళ్లపై మా భాగస్వామ్య సంస్థలు పనిచేస్తున్నాయి. భవిష్యత్తులో ఎదురయ్యే అంటువ్యాధులు, మహమ్మారులను కట్టడి చేసేందుకు కొత్త బయోహబ్? వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం.

## ముందస్తు ఎన్నికల ప్రచారం నేనూ విన్నా: చంద్రబాబు

అమరావతి: నియోజకవర్గంలో పార్టీ నాయకులు పనిచేయకుంటే మార్పు తప్పదని.. పార్టీ ఎవరి కోసం త్యాగాలు చేయదని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు.పనిచేయని ఇన్‌ఛార్జిలను పక్కన పెట్టేస్తామని హెచ్చరించారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జగన్ అడిగిన ఒక్క అవకాశం ప్రజలిచ్చారు.. కానీ, ఇప్పుడు ఆ భ్రమలు తొలగిపోయాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు.సంక్షేమం కింద ఇచ్చే దానికంటే ప్రజలపై మోపే భారం 3రెట్లు ఎక్కువ ఉందన్నారు. ఆదాయం, ఖర్చును ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని వివరించారు. వివిధ సంస్థల విశ్వసనీయత, బ్రాండ్ ఇమేజ్‌ను వైకాపా ప్రభుత్వం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు భువనేశ్వర్ నుంచి విశాఖకు వలస వచ్చేవారు.. ఇప్పుడు రాష్ట్రం నుంచి భువనేశ్వర్‌కు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. పొత్తులపై ప్రశ్నలు ఊహాజనితం.. దానిపై స్పందించనని చంద్రబాబు తెలిపారు. కరోనా కారణంగా జనం రోడ్డెక్కలేదని, దీంతో జగన్ బతికిపోయాడని హెచ్చరించారు. 175 నియోజకవర్గాల నేతలతో సమావేశమై ప్రజా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఏసీబీ, సీఐడీలను కంట్రోల్లో పెట్టుకుని అందరినీ బెదిరిస్తున్నారని మండిపడ్డారు.

# సంపాదకీయం

ఆదివారం 02 జనవరి 2022

## సునామిలా మహమ్మారి

కరోనా మహమ్మారి ప్రపంచ దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కొత్త వేరియంట్ సునామిలా విరుచుకు పడుతోంది. ఉప్పెనలా కేసులు నమోదవుతున్నాయి. భారత్‌లో కూడా కేసులు స్పీండందుకున్నాయి. కేవలం మూడు రోజులలో పరిస్థితి మారింది. బుధవారం ఒక్క రోజే 13,154 మందికి వైరస్ సోకింది. మంగళవారంతో పోలిస్తే ఇది 43 శాతం అధికం. ఇక, ఒమిక్రాన్ విషయానికి వస్తే ప్రస్తుతం అది 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు వ్యాపించింది. ఈ రకం కేసుల సంఖ్య వెయ్యికి చేరువ కావటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఢిల్లీ, మహారాష్ట్ర మరోసారి హాట్ స్పాట్‌గా మారతున్నాయి.మహారాష్ట్రలో బుధవారం 2,172 కేసులు వెలుగు చూశాయి. 75 రోజుల తరువాత ఇదే గరిష్టం. ముంబయి నగరంలోనే 1,333 మందికి తాజాగా కరోనా సోకింది. అలాగే, రాష్ట్రంలోని పన్నెండు జిల్లాలలో కేసులు పెరుగుతున్నాయి. రాబోవు రోజులలో మహారాష్ట్రలో కేసుల ఉధృతికి ఇది సంకేతం. దాంతో ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలకు ఉపక్రమించింది. ఒకటి రెండు రోజుల్లో పక్కా ప్రణాళిక రూపొందించే అవకాశం ఉంది.మరోవైపు, డిసెంబర్ 14 నాటికి రాష్ట్రంలో 6,481 యాక్టివ్ కేసులు ఉండగా.. డిసెంబర్ 28 నాటికి ఆ సంఖ్య 11,492కి చేరింది. రెండు వారాలలో దాదాపు రెట్టింపయ్యాయి. ఇదే సమయంలో ముంబయిలో 1,769 నుంచి 5,803 కి చేరాయి. ఐతే, మరణాలు తక్కువగా ఉండటం కాస్త ఊరట. ఐతే, ఒమిక్రాన్ కేసుల్లో మహారాష్ట్ర 263 కేసులతో రెండో స్థానంలో ఉంది. ఇంత జరుగుతున్నా చాలా చోట్ల జనం కనీసం ముఖానికి మాస్కులు కూడా పెట్టుకోని పరిస్థితి కనిపిస్తుంది. ముంబయి, షోలాపూర్, నాసిక్,థానె, పుణె, సాంగ్లీ,సతారా వంటి ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. రాబోవు రోజుల్లో ఈ ప్రాంతాలు హాట్‌స్పాట్లుగా మారతాయనటంలో ఎలాంటి సందేహం లేదు.మరోవైపు దేశ రాజధాని ఢిల్లీని ఒమిక్రాన్ కమ్మేస్తోంది. కొత్తగా నమోదవుతున్న కేసులలో దాదాపు సగం ఒమిక్రాన్ రకానివే. బుధవారం 923 కోవిడ్ 19 కేసులు నమోదయ్యాయి. మే నుంచి ఇప్పటి వరకు ఢిల్లీలోఇదే అత్యధికం. బుధవారం నమోదైన వాటిలో 46 శాతం కేసులు ఒమిక్రాన్ రకానివని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. జెట్ వేగంతో కేసులు పెరుగుతున్నా జనం ఏమాత్రం భయ పడుతున్నట్టు లేదు. నిబంధనలు గాలికి వదిలేసి తిరుగుతున్నారు. రద్దీ ప్రాంతాల్లో భౌతిక దూరం మచ్చుకైనా కనిపించదు. భుజం భుజం రాసుకుంటూ కనిపిస్తున్నారు. ఢిల్లీలోని ప్రధాన మార్కెట్ సెంటర్లన్నిటిలో ఇదే పరిస్థితి. జనం గుంపు గుంపులుగా కనిపిస్తున్నారు.కోవిడ్ సేఫ్టీ ప్రోటోకాల్ అతిక్రమించిన వారిపై ఢిల్లీ పోలీసులు భారీగా ఫైన్లు వేస్తున్నారు. బుధవారం ఒక్క రోజే 4,392 మంది బుక్కయ్యారు. అందులో 4,428 కేసులు ఫేస్ మాస్క్‌కు సంబంధించినవే. కాగా భౌతిక దూరం పాటించలేదని 83 మందిపై, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మివేసినందుకు గాను 60 మందికి జరిమానా విధించారు. ఈ క్రమంలో 69 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కానీ ఎలాంటి అరెస్టులు జరగలేదు. ఇక, నిబంధనలు పాటించని వారు కట్టిన ఫైన్ల విలువ 86 లక్షల 33 వేల 700 రూపాయలు. ఇది ఆశ్చర్యం కలిగించే విషయం.ఇక ప్రపంచ వ్యాప్తంగా కరోనా పరిస్థితులను చూస్తే బ్రిటన్‌లో బుధవారం 183,037కొత్త కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు ఇదే అత్యధికం. కేసులు భారీగా పెరగటంతో ప్రభుత్వం ఆంక్షలు కఠినతరం చేసింది. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఆంక్షలు కఠినంగా అమలు చేస్తోంది. వేడుకలను జాగ్రత్తగా జరుపుకోవాలని, తక్షణం టీకా తీసుకోవాలని ప్రధాని బోరిస్ జాన్సన్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.మరోవైపు, ప్రపంచానికి ఒమిక్రాన్ రిస్క్ తీవ్రమవుతోందని ప్రపంచ ఆరోగ్యం సంస్థ అంటోంది. గత వారం ప్రపంచ వ్యాప్తంగా కేసులు 11 శాతం పెరిగాయి. డెల్టా, ఒమిక్రాన్ కలిసి కరోనా సునామీ సృష్టిస్తున్నాయని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అధనమ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. చాలా దేశాలలో ఈ కొత్త వేరియంట్ డెల్టా స్థానాన్ని ఆక్రమించింది. ఫలితంగా అమెరికా, యూరప్ దేశాలలో రికార్డు స్థాయిలో కొత్త కేసులు నమోదవుతున్నాయి. కొత్త కేసుల ప్రపంచ సగటు మంగళవారం 930,000ల గరిష్ట స్థాయికి చేరింది. గతంలో ఇది 827,000 ఉంది.మరోవైపు, అమెరికాలో నిజంగానే కేసుల సునామీ కొనసాగుతోంది. మంగళవారం ఏకండా 5 లక్షల 12 వేల మంది కరోనా బారినపడ్డారు. 2020లో మహమ్మారి ప్రారంభమైనప్పటి ఒక రోజులో అత్యధికంగా కేసులు నమోదు కావటం ఇదే. ఇక, ఈ కొత్త కేసులలో ఒమిక్రాన్ వాటా 58.6 శాతం. దీనిని బట్టి మంగళవారం ఒక్క రోజే అమెరికాలో దాదాపు మూడు లక్షల మందికి కొత్త వేరియంట్ సోకినట్టు తెలుస్తోంది. ఒమిక్రాన్ వల్ల ఇప్పటికే అమెరికా వైద్య వ్యవస్థ సామర్థ్యాన్ని మించి ఆస్పత్రులు నిండిపోతున్నాయి. ప్రతి రోజు దాదాపు తొమ్మిది వేల మంది ఆస్పత్రి పాలవుతున్నారు. జనవరి చివరి నాటికి అమెరికాలో ఒమిక్రాన్ పీక్‌కు చేరుతుందని ప్రభుత్వ వైద్య సలహాదారు ఆంతోనీ ఫౌచీ అన్నారు.ఫ్రాన్స్‌లోనూ పరిస్థితి బ్రిటన్ కన్నా దయనీయంగా ఉంది. 24 గంటలలో 2,08,000 కేసులు నమోదయ్యాయి. యూరప్‌లో ఒకే రోజు నమోదైన కేసుల్లో ఇదే అత్యధికం డెన్మార్క్, పోర్చుగల్, యూకే, ఆస్ట్రేలియాలు కూడా కేసుల నమోదులో కొత్త రికార్డులు సృష్టించాయి. దాంతో అత్యవసర సర్వీసులకు సిబ్బంది కొరత ఏర్పడుతోంది.

# రైతుల పాలిట తెల్ల బంగారం

కర్నూలు, జనవరి 1, (న్యూస్ పల్స్) తెల్ల బంగారం పత్తి రైతుల పాలిట బంగారంలా మారింది.. కాసులు కురిపిస్తోంది. మార్కెట్‌లో ఊహించని స్థాయిలో ధర పలుకుతోంది. ఎప్పుడు లేని విదంగా రికార్డు రేటుతో పత్తి రైతులు ఆనందంతో ఉన్నారు. కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 6,38,431 హెక్టార్లు ఉండగా అత్యధికంగా పత్తి 2,37,307 హెక్టార్లలో సాగు చేశారు .. సీజన్ ప్రారంభం నుంచి అక్టోబర్ వరకు సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదైంది.. నవంబరులో భారీ వర్షాలు కురవడం తో పంట భూముల్లో తేమ ఆరక పైరు బాగా దెబ్బతింది.. దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపింది..గతేడాది ఎకరాకు 8 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి చేతికి అందగా.. ఈ సంవత్సరం 3 నుంచి 6 క్వింటాళ్లకు తగ్గిపోయింది.. ఆదోని మార్కెట్ యార్డుకు గతేడాది ఈ రోజు నాటికి 9,18,426 క్వింటాళ్ళు అమ్మకానికి రాగా.. ఈ ఏడాది కేవలం 4,61,428 క్వింటాళ్లు మాత్రమే వచ్చాయి. దిగుబడులు సగానికి సగం తగ్గడంతో రైతులు చాలా మంది పెట్టుబడి కూడా రాదేమోనని దిగులుపడ్డారు. అయితే మార్కెట్లో ఊఊహించని విదంగా ధర రావడంతో ఆనందం వ్యక్తం చేసున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దూది, పత్తి గింజలు డిమాండ్ రావడంతో స్థానిక మార్కెట్లలో ధరలు పెరిగాయి.దిగుబడి ప్రారంభమైన సెప్టెంబర్ నెలలో క్వింటా రూ.6899 నుంచి రూ.7938 వరకు పలకగా.. ఆ తర్వాత ఎవరు ఊహించని విధంగా పెరుగుతూ రూ.9611కు చేరింది. తేడాది ఎకరాకు 8 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి చేతికి అందగా.. ఈ సంవత్సరం 3 నుంచి 6 క్వింటాళ్లకు తగ్గిపోయింది.. ఆదోని మార్కెట్ యార్డుకు గతేడాది ఈ రోజు నాటికి 9,18,426 క్వింటాళ్ళు అమ్మకానికి రాగా.. ఈ ఏడాది కేవలం 4,61,428 క్వింటాళ్లు మాత్రమే వచ్చాయి. దిగుబడులు సగానికి సగం తగ్గడంతో రైతులు చాలా మంది పెట్టుబడి కూడా రాదేమోనని దిగులుపడ్డారు. అయితే మార్కెట్లో ఊఊహించని విదంగా ధర రావడంతో ఆనందం వ్యక్తం చేసున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దూది, పత్తి గింజలు డిమాండ్ రావడంతో స్థానిక మార్కెట్లలో ధరలు పెరిగాయి.దిగుబడి ప్రారంభమైన సెప్టెంబర్ నెలలో క్వింటా రూ.6899 నుంచి రూ.7938 వరకు పలకగా.. ఆ తర్వాత ఎవరు ఊహించని విధంగా పెరుగుతూ రూ.9611కు చేరింది. గతేడాది రూ.3,376 నుంచి రూ.5,111 పలికి ఆ తర్వాత క్వింటాల్‌పై రూ.500 వరకు తగ్గింది. గతేడాది కంటే ఈ ఏడాది దిగుబడి తగ్గినా ధర దాదాపు రెట్టింపవడంతో పత్తి రైతులు నష్టాల నుంచి గట్టెక్కారు. ఆదోని మార్కెట్‌కి మొత్తం 2,339 క్వింటాళ్ల పత్తిని రైతులు తీసుకు రాగా.. క్వింటా రూ.7200 నుంచి రూ..9,611 వరకు ధర పలికింది. ఎప్పుడు లేని విదంగా రికార్డు స్థాయిలో ధరలు రావడంతో పత్తి రైతులు ఆనందానికి అవధులు లేవు.గతేడాది రూ.3,376 నుంచి రూ.5,111 పలికి ఆ తర్వాత క్వింటాల్‌పై రూ.500 వరకు తగ్గింది. గతేడాది కంటే ఈ ఏడాది దిగుబడి తగ్గినా ధర దాదాపు రెట్టింపవడంతో పత్తి రైతులు నష్టాల నుంచి గట్టెక్కారు. ఆదోని మార్కెట్‌కి మొత్తం 2,339 క్వింటాళ్ల పత్తిని రైతులు తీసుకు రాగా.. క్వింటా రూ.7200 నుంచి రూ..9,611 వరకు ధర పలికింది. ఎప్పుడు లేని విదంగా రికార్డు స్థాయిలో ధరలు రావడంతో పత్తి రైతులు ఆనందానికి అవధులు లేవు.

# తెగే లాగితే..ఎవరికి నష్టం

విజయవాడ, జనవరి 1, (న్యూస్ పల్స్)ప్రభుత్వోద్యోగులంటే లంచావతారులన్న మార్క్ పడిపోయింది. నీతిమంతులు కొందరున్నా ఎక్కువ శాతం మంది అవినీతిపరులన్నది జనాభిప్రాయం. ఇది ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితం కాదు. అన్ని రాష్ట్రాల ప్రభుత్వోద్యోగులపై ఇదే ఒపీనియన్. అయితే వారి డిమాండ్లను ప్రభుత్వంతో సానుకూలంగా పరిష్కరించుకోవాలి. ప్రభుత్వానికి వారి అవసరం ఉంటుంది. అదే సమయంలో ప్రభుత్వోద్యోగుల అవసరం కూడా ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వం వైఖరిని చూస్తుంటే పీఆర్సీ విషయంలో ఇప్పట్లో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం కల్పించడం లేదు. సమస్యను నాన్చి నాన్చి పెడితే ఉద్యోగులు విసి?గిపోయి దారికి వస్తారన్నది ప్రభుత్వం ఆలోచనగా ఉంది. ప్రభుత్వం ఫిట్ మెంట్ ను 27 శాతానికి మించి ఇవ్వలేదు. ఇది ప్రభుత్వంలోనే పెద్దలే బహిరంగంగా చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థిక పరిస్థితికి 27 శాతం కూడా ఎక్కువేనని ముఖ్యమంత్రి జగన్ సయితం అభిప్రాయపడినట్లు తెలిసింది. అయితే ఉద్యోగ సంఘాలు మాత్రం తమకు 39 శాతం ఫిట్ మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. కేవలం పీఆర్సీతో మాత్రమే కాకుండా 70 వరకూ డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచాయి. ముఖ్యమంత్రి జగన్ తో సమావేశం ఉందని చెప్పి ఉద్యోగ సంఘాల చేత ఆందోళనలను విరమింప చేయడంలో ప్రభుత్వ వర్గాలు సక్సెస్ అయినట్లే చెప్పాలి. వారు కూడా తాత్కాలికంగా విరమిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ వైఖరిని చూసి మరోసారి ఉద్యమానికి ఉద్యోగ సంఘాలు రెడీ అవుతున్నట్లే కనిపిస్తుంది.. ప్రభుత్వం కూడా ఉద్యోగ సంఘాలు సమ్మెకు వెళ్లాలని భావిస్తున్నట్లే కనిపిస్తుంది. ప్రజల్లో వారిపై వ్యతిరేకత రావడం ఖాయమని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కరోనా థర్డ్ వేవ్ వస్తుందంటున్నారు. అదే సమయంలో ఒమిక్రాన్ కేసులు కూడా పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉద్యోగులు సమ్మెకు వెళితే ప్రజల నుంచి వారిపైనే తీవ్ర వ్యతిరేకత వస్తుందని, ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన సమయంలో సమ్మెకు దిగితే వారికే నష్టమని ప్రభుత్వ పెద్దలు ఒక ప్లాన్ ప్రకారం దీనిని జాప్యం చేస్తున్నారనిపిస్తుంది. ఏది జరిగినా ఇప్పుడు ఆందోళనకు దిగితే అది ఉద్యోగులకే నష్టం

# సంక్రాంతితో ఓమిక్రాన్

ఏలూరు, జనవరి 1, (న్యూస్ పల్స్)సంక్రాంతి పండగ వస్తోంది. విదేశాల నుంచి ఎక్కువ మంది సొంతూళ్లకు బయలు దేరి వస్తున్నారు. సంక్రాంతి సంబరాలను చూసేందుకు ప్రతి ఏటా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు విదేశాల నుంచి వస్తుంటారు. విదేశాల్లో స్థిరపడిన ఈ జిల్లా వాసులు ప్రతి సంక్రాంతికి వచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. అదే ఇప్పుడు ఆ రెండు జిల్లాలకు శాపమయింది. విదేశాల నుంచి వచ్చే వారికి ఒమిక్రాన్ సోకుతుండటంతో ఈ రెండు జిల్లా వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. పండగ . సంక్రాంతి పండగ అంటే తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి అని చెప్పుకోవాల్సిందే. తినుబండారాల దగ్గర నుంచి కోడి పందేల వరకూ ఈ రెండు జిల్లాల్లో ఉన్న హడావిడి మరెక్కడా ఉండదు. కోడిపందేలకు ఫేమస్ కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు వస్తుందటారు. తాజాగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఒమిక్రాన్ కేసు నమోదయింది. ఒక మహిళ సంక్రాంతి పండగ కోసం కువైట్ నుంచి వచ్చింది. ఆమెకు వైద్య పరీక్షలు చేయగా ఒమిక్రాన్ అని తేలింది. ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలోనే గత నెలలో దాదాపు ఆరువేల మంది, తూర్పు గోదావరి జిల్లాలో ఏడు వేల మందికి పైగానే విదేశాల నుంచి వచ్చారు. వీరంతా ప్రత్యేకించి సంక్రాంతి పండగ కోసం వచ్చిన వారే. విదేశాల నుంచి వచ్చిన వారందరికీ పరీక్షలు నిర్వహిస్తున్నా వారితో కాంటాక్ట్ అయ్యే వారికి కూడా ఒమిక్రాన్ సోకే అవకాశముందని తెలిసింది. అందుకే సంక్రాంతి పండగకు కళకళలాడే ఈ రెండు జిల్లాల ప్రజలు ఒమిక్రాన్ భయంతో వణికిపోతున్నారు. కోడిపందేలు వద్ద జనం గుమికూడే అవకాశముందని, తద్వారా వైరస్ వ్యాప్తి చెందే అవకాశముందని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు.పశ్చిమలో కొత్త కేసులుపశ్చిమ గోదావరి జిల్లా వాసుల్లో ఒమిక్రాన్ గుబులు రేపుతోంది. ఇప్పటి వరకూ జిల్లాలో ఎన్ని ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి ? ఎంతమంది విదేశాల నుంచి వచ్చారు ? ప్రైమరీ కాంటాక్ట్స్ ఫలితాలు.. తదితర వివరాలను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా వెల్లడించారు. ఏలూరు రూరల్ పత్తికోళ్ల లంకకు కువైట్ నుంచి వచ్చిన 41 సంవత్సరాల మహిళకు ఒమిక్రాన్ నిర్ధారణ అయినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తొలి ఒమిక్రాన్ కేసు ఇదే. కాగా.. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, హోమ్ ఐసోలేషన్ లోనే చికిత్స తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా గడిచిన 45 రోజుల్లో 6,856 మంది విదేశాల నుంచి జిల్లాకు వచ్చారని తెలిపారు. వారందరికీ ఎయిర్ పోర్టులోనే ఆర్టీపీసీ ఆర్ టెస్టులు నిర్వహించగా.. 14 మందికి కోవిడ్ పాజిటివ్ వచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. 4,200 మందికి 8 రోజుల అనంతరం మరోసారి టెస్టులు చేయగా.. ప్రైమరీ కాంటాక్ట్స్ నెగిటివ్ అని తేలాయన్నారు. మరో 2600 మందికి 8 రోజుల వ్యవధిలో టెస్టులు చేయాల్సి ఉందని, ఎవరికైనా పాజిటివ్ గా తేలితే సీసీఎంబీ ల్యాబ్ హైదరాబాద్ కు పంపిస్తామని కలెక్టర్ వివరించారు. రానున్న నాలుగు వారాలు కీలకం సంక్రాంతి పండుగ నేపథ్యంలో విదేశాల నుంచి జిల్లాకు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారని.. అలా బయటి దేశాల నుంచి వచ్చినవారెవరైనా ఉంటే 8010968295 నంబరుకు కాల్ చేసి.. సమాచారం ఇవ్వాలని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. 104 కాల్ సెంటర్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తూనే.. టెస్టింగ్, క్వారంటైన్ తదితర అంశాల్లో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే పండుగ నేపథ్యంలో గుంపులు గుంపులుగా తిరగరాదని, షాపింగ్ కాంప్లెక్సుల్లోనూ ఎక్కువగా తిరగరాదని సూచించారు. ప్రతిఒక్కరూ మాస్క్ ధరించి, భౌతిక దూరం పాటించాలని కోరారు.

# కొత్త బడ్జెట్ కోసం కసరత్తులు

విజయవాడ, జనవరి 1, (న్యూస్ పల్స్)రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. బడ్జెట్ కూర్పు ఎలా ఉండాలి, ఏయే అంశాల ప్రాతిపదికన బడ్జెట్‌ను సిద్ధం చేయాలను విషయాలను పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఉన్న పథకాలు అదనంగా అవసరమైన చోట కొత్త పథకాలను పేర్కొనడంతో పాటు, అవి ఎందుక అవసరమో సవివరంగా పేర్కొన్నాలని వివిధ శాఖల అధికారులకు తాజా మార్గదర్శకాల్లో ప్రభుత్వం సూచించింది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆపేసిన పథకాలనూ అవసరమైతే రాష్ట్రంలో అమలు చేయాల్సిఉంటుందని, వాటికి అవసరమైన నిధుల వివరాలను సూచించాలని పేర్కొంది. కొత్త పథకాల ప్రకటన, కేంద్ర పథకాల ద్వారా వచ్చే నిధులు, నవరత్నాలు, ఎన్నికల హామీలు, సవరణ బడ్జెట్ వంటి అంశాలపై ఈ మార్గదర్శకాలకు అనుగుణంగానే బడ్జెట్ ప్రతిపాదనలు పంపించాలని ఆర్థికశాఖ నిర్దేశించింది. వివిధ శాఖలు తమతమ బడ్జెట్ ప్రతిపాదనలు ఫిబ్రవరి మధ్య నాటికి అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో చేసిన వ్యయాన్ని అనుసరించి కొత్తగా నిధులు కోరాలని తేల్చిచెప్పింది. కేంద్రం అమలు చేస్తున్న పథకాలు, అక్కడి నుంచి వస్తున్న నిధులకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు ఉండాలని స్పష్టం చేసింది.కొన్ని సాగుతున్న పనులు, పథకాలు, కార్యక్రమాలపై సంబంధిత శాఖాధిపతులు అధ్యయనం చేసి, వేటిని, ఎలా కొనసాగించాలన్న కోణంలో కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అవసరం లేవనుకున్న పథకాలను రద్దు చేయడం, లేదా ఇతర పథకాల్లో వాటిని విలీనం చేయడంపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. ఉన్న వనరుల మేరకు పథకాలను సజావుగా అమలు చేసే కోణంలోనే ఈ అధ్యయనం ఉండాలని నిర్దేశించారు.జీతాలు

మినహా మిగిలిన రెవెన్యూ వ్యయంలో కనీసం 20 శాతం ఆదా జరిగేలా ప్రతిపాదనలు ఉండాలని ఆర్థికశాఖ పేర్కొంది. ఈ మేరకు శాఖాధిపతులు దృష్టి సారించాలన్నారు. ఈ విషయాన్ని అధికారులు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రధానంగా భవనాలు, అద్దెలు, పన్నులు, కార్ల వినియోగం, పెట్రోల్, డీజిల్ వినియోగం, నీరు, విద్యుత్ వాడకం వంటి ఖర్చులపైనా దృష్టిసారించి, వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్థికశాఖ పేర్కొంది.ఈసారి బడ్జెట్‌లో కూడా జెండర్ బడ్జెట్, చైల్డ్ బడ్జెట్ అమలు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆర్థికశాఖ కోరింది. సున్నా నుంచి 18 ఏళ్లలోపు పిల్లలకు కావాల్సిన పథకాలపై దృష్టి సారించాలని పేర్కొంది. జెండర్ బడ్జెట్‌ను రెండు విభాగాలుగా సిద్ధం చేయాలని పేర్కొంది. మహిళ, బాలికలకు 100 శాతం మేలు కలిగేలా, 30 నుంచి 99 శాతం వరకు నిధుల కేటాయింపులు జరిగేలా చూడాలని నిర్దేశించారు.

# రాధాకు వైసీపీ బంపర్ ఆఫర్



విజయవాడ, జనవరి 1, (న్యూస్ పల్స్)వంగవీటి రాధా ఎప్పుడూ అంతే. ఆయన సరైన నిర్ణయం తీసుకున్నారో? లేదో తెలియదు కాని ఎప్పుడూ ఆయన అధికార పార్టీలో లేరు. 2004 లో మాత్రమే ఆయన అధికార పార్టీలో ఉన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంగవీటి రాధాను ఇష్టపడే వారు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు వైఎస్ స్వయంగా వంగవీటి రాధాతో మాట్లాడి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ లో ఉంటే భవిష్యత్ ఉంటుందని రాధాకు చెప్పినా వినలేదు. ఫలితంగా ఒకటిన్నర దశాబ్దం నుంచి ఆయన ఎమ్మెల్యేగా ఎన్నిక కాలేకపోయారు. అప్పటి నుంచి వంగవీటి రాధా అధికార పార్టీకి దూరంగానే ఉన్నారు. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ లో కలిపేసిన తర్వాత రాధా వైసీపీలో చేరిపోయారు. 2014లో వైసీపీ అధికారంలోకి రాలేకపోయింది. దీంతో రాధా ఐదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండి వైసీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కానీ సెంట్రల్ నియోజకవర్గం నుంచి మల్లాది విష్ణును చేర్చుకోవడం, అదే నియోజకవర్గంలో గౌతమ్ రెడ్డికి ప్రాధాన్యత పెరగడంతో వంగవీటి రాధా 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరిపోయారు. మరోసారి వంగవీటి రాధాకు బ్యాడ్ లక్ ఎదురయింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. అయితే అదే సమయంలో తన ప్రత్యర్థిగా భావించే దేవినేని అవినాష్ అధికార పార్టీలో చేరిపోతూ ఎంతో కొంత లబ్ది పొందుతూ వస్తున్నారు. అవినాష్ 2014 తర్వాత టీడీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో గుడివాడ నుంచి పోటీ చేసి ఓడిపోయి తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీలో చేరిపోయారు. ఆయన తన అనుచరవర్గాన్ని కాపాడుకునేందుకు అధికార పార్టీని ఆశ్రయించక తప్పడం లేదంటారు.

# తిరుమల శ్రీవారి హుండీ ఆదాయంపై కరోనా ప్రభావం

తిరుమల, జనవరి 1, (న్యూస్ పల్స్)తిరుమల శ్రీవారి ఆలయంపై కరోనా ప్రభావం కనిపించింది. స్వామివారి హుండీ ఆదాయం గణనీయంగా తగ్గింది. గతేడాదితో పోలిస్తే ఆదాయం కాస్త పెరిగినా.. టీటీడీ వేసిన అంచనా కంటే తగ్గింది. ఈ ఏడాది హుండి ద్వారా శ్రీవారికి రూ.826 కోట్లు ఆదాయం వచ్చింది. వరుసగా రెండో ఏడాది కూడా భక్తుల దర్శనాలు తగ్గడంతో హుండీ ఆదాయం తగ్గిందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది శ్రీవారిని కోటి నాలుగు లక్షల మంది భక్తులు దర్శించుకోగా.. హుండీ ద్వారా రూ.826 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.2020 ఫిబ్రవరిలో టీటీడీ ట్రస్ట్ బోర్డు తన 2020-21 వార్షిక బడ్జెట్‌ను రూ .3,310 కోట్లకు ఆమోదించింది. ఇది హుండీ రాబడిని రూ.1,351 కోట్లగా చూపింది. గత ఆర్థిక సంవత్సరంలో 12 నెలల కాలంలో కరోనా లాక్డౌన్ ప్రభావంతో స్వామి వారి ఆదాయం గణనీయంగా పడిపోయింది. ఆ తర్వాత తిరుమలకు భక్తులు పెద్దగా వెళ్లకపోవడం, నిబంధనలు, భక్తులను అధిక సంఖ్యలో అనుమతించకపోవడం వంటి కారణాలు స్వామి వారి ఆదాయం తగ్గడానికి కారణమయ్యాయి. కరోనా, లాక్‌డౌన్ కారణంగా శ్రీవారి ఆలయం 84 రోజుల పాటు మూసివేయబడింది. దీంతో గతేడాది రూ.736 కోట్ల ఆదాయం వచ్చింది.2021 జనవరిలో రూ.83.92 కోట్లకు, ఫిబ్రవరిలో రూ .90.45 కోట్లకు, మార్చిలో రూ .104.42 కోట్లకు స్వామి వారి హుండీ ఆదాయం పెరిగింది. కరోనా సెకండ్ వేవ్ దెబ్బకు తిరుమల స్వామివారిని దర్శించుకోవడానికి అనుమతించే భక్తుల సంఖ్యపై మరోసారి ఆంక్షలు విధించారు. ఇలా హుండీ ఆదాయం మళ్లీ ఏప్రిల్‌లో రూ.62.69 కోట్లకు పడిపోయింది. మేలో రూ .11.95 కోట్లకు తగ్గింది. అయితే జూన్‌లో స్వామి వారి హుండీ ఆదాయం కాస్త పెరిగి రూ. 36.01కోట్లుగా ఉంది. ఆ తర్వాత నెల నుంచి పరిస్థితిలో కొంచెం మార్పు రావడంతో భక్తుల సంఖ్య పెరిగింది. దీంతో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది హుండీ ఆదాయం స్వల్పంగా పెరిగింది.

# సినిమా... గందరగోళం ఏమిటీ..

విజయవాడ, జనవరి 1, (న్యూస్ పల్స్)సినిమా టిక్కెట్లపై వివాదమేంటి? దీని వెనుకున్న గందరగోళమేంటి? వినోదం పేరుతో జరుగుతున్న దోపిడీ ఎంత? సినిమా టిక్కెట్ నిర్ణయంలో అనుసరించాల్సి విధానమేంటి? తేల్చేందుకు ఏపీ ప్రభుత్వం నియమించిన 13 మందితో కూడిన కమిటీ సమావేశమైంది. సినిమా టికెట్ ధరలపై ఏపీ ప్రభుత్వకమిటీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చిస్తోంది. హోంశాఖ ముఖ్య కార్యదర్శి విశ్వజిత్ నేతృత్వంలో.. 13 మందితో కమిటీ నియమించింది ఏపీ ప్రభుత్వం.సినిమా టికెట్ల ధరలు ఎంత ఉండాలనే దానిపై ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఇచ్చిన సిఫారసుల ఆధారంగా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. సామాన్యులకు అందుబాటులో ఉండేలా టికెట్ల ధరలు నిర్ణయించింది. ఈ రేట్లకు మించి అమ్మితే థియేటర్ల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేసింది. థియేటర్లలో సౌకర్యాలు, పార్కింగ్, అక్కడ విక్రయించే తినుబండారాల ధరలపైనా మార్గదర్శకాలు ఇచ్చింది. అన్నింటికీ మించి కొత్త సినిమాలు విడుదలైనప్పుడు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచేసి టికెట్లు అమ్మే విధానానికి స్వస్తి పలికింది.ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 35పై కొంతమంది థియేటర్ యజమానులు కోర్టుకెక్కారు. మరోవైపు టికెట్ రేట్ల తగ్గింపుపై కొంతమంది సినీ ప్రముఖులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కోర్టు ఆదేశాలతో ప్రభుత్వం టికెట్ రేట్ల నిర్ధారణపై కమిటీ వేసింది. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా టికెట్ రేట్లలో మార్పు చేయనుంది.

# కాపుల్లో కోవర్టుల గోల

కాకినాడ, జనవరి 1, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లో కాపులు బలమైన సామాజికవర్గం. కాపు ఓటు బ్యాంకును ఓన్ చేసుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తుంటాయి. మంత్రి వర్గంలో స్థానం దగ్గర నుంచి పార్టీ లో పదవుల వరకూ వారికి అత్యధిక ప్రాధాన్యత నిస్తాయి. కాపులు రాజ్యాధికారాన్ని సాధించాలన్న నినాదం నినాదంగానే మిగిలిపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అది సాధ్యం కాకపోయినా విభజిత ఆంధ్రప్రదేశ్ లో అది సాధ్యమవుతుందని కాపు సామాజికవర్గం నేతలు నమ్ముతున్నారు. కోవర్టులుగా మారి.... కానీ కాపుల్లో కొందరు కీలక నేతలు వైసీపీ, టీడీపీ కోవర్టులుగా మారిపోయారని విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియాలో వంగవీటి రాధా, ముద్రగడ పద్మనాభంలపై సెటైర్లు వినపడుతున్నాయి. ఒకరు వైసీపీ, మరొకరు టీడీపీ కోవర్టులుగా మారిపోయారన్న పోస్టింగ్ లు సోషల్ మీడియాలో కన్పిస్తున్నాయి. ముద్రగడ పద్మనాభం వైసీపీకి కోవర్టుగా మారి కాపులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఆయన కాపు రిజర్వేషన్ పోరాట సమితి నుంచి పక్కకు తప్పుకుని చంద్రబాబుకు లేఖలు రాయడం ప్రారంభించారంటున్నారు. టీడీపీ మరోసారి అధికారంలోకి రాకుండా ఉండటమే ముద్రగడ లక్ష్యంగా కన్పిస్తుందని కాపు నేతలే ఒప్పుకుంటున్నారు. ఇక వంగవీటి రాధా కూడా టీడీపీకి కోవర్టుగా మారిపోయారంటున్నారు. తన హత్యకు రెక్కీ జరిగిందన్న డ్రామాతో వంగవీటి రాధా కాపు ఓటు బ్యాంకును టీడీపీ వరం చేయాలన్న ప్రయత్నం చేస్తున్నారంటున్నారు. సోషల్ మీడియాలో ఇలాంటి కామెంట్స్ వినపడుతున్నాయి. "కాపులనెప్పుడూ బానిస బతుకులే అని మరోసారి నిరూపించేందుకు ఇద్దరు నాయకులు సిద్ధమయ్యారు. ఒకరు ముద్రగడ పద్మనాభం. ఏదో కృష్ణారామా అంటూ కాలం గడపాల్సిన వయసులో, వైసీపీ కోవర్ట్ గా మారి కాపులను మోసం చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మరొకరు వంగవీటి రాధా. తెలుగుదేశానికి కాపు ఓట్లు వేయించడానికి తన మీద హత్యాయత్నం జరగబోతోందన్న డ్రామా మొదలు పెట్టారు. ఇద్దరూ వైసీపీ, టీడీపీ కోవర్టులన్న విషయం తెలుసుకునేంత తెలివి కాపులల్లో లేదని వీరి అభిప్రాయం. అందుకే వీరి ఆటలు సాగుతున్నాయ్. పవన్ కళ్యాన్ ఆటలో అరటిపండులా మిగిలిపోయారు." అంటూ పోస్టింగ్ లు కనపడుతున్నాయి.

# సిక్కోలులో పనస బిర్యానీ

శ్రీకాకుళం, జనవరి 1, (న్యూస్ పల్స్)పేపర్ పై విస్తరాకు.. అందులో ఆ మాత్రం బిర్యానీ.. మధ్యలో తళుక్కుమనే చికెన్ పీసులు.. వసప బిర్యానీ అని చెప్పే స్టాండర్డు గుర్తులవి. వాసన అదనం. రూ.120 పెడితే చేతిలోకి వచ్చేసే ఈ బిర్యానీకి ఎందుకంత ప్రత్యేకత అంటే సమాధానం కోసం వంశధార తీరంలో ఉన్న వసపకు వెళ్లా ల్సిందే. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని ఓ కుగ్రామం వసప. రెండు దశాబ్దాల కిందట వలసలు అధికంగా ఉన్న రోజుల్లో ఈ ఊరు నుంచి కూడా కొందరు హైదరాబాద్ వెళ్లారు. అక్కడ దమ్ బిర్యానీ తయారీ నేర్చుకున్నారు. గ్రామానికి చెందిన కొయిలాపు వెంకటరావు కూడా అందులో ఉన్నారు. అప్పట్లో దమ్ బిర్యానీ అంటే పల్లె వాసులకు పరిచయం లేని పేరే. పెళ్లి భోజనాల్లో తప్పితే హ్యాటల్‌కు వెళ్లి బిర్యానీ తినే రోజులు కావవి. కానీ ఆ సమయంలోనే వెంకట రావు స్వగ్రామంలో దమ్ బిర్యానీ చేసి స్థానికులకు రుచి చూపించారు. రుచి చూసి మె చ్చుకోని వారు లేరు. అలా మొదలైన ప్రస్థానం పదిహేనేళ్లుగా రుచికరంగా కొనసాగుతోంది. కొత్తూరు, భామిని, సీతంపేట, మండలంతో పాటు హిరమండలం, పాతపట్నం, పాలకొండ, ఆమదావలస, శ్రీకాకుళం, సారవకోట, ఎల్ఎన్‌పేట ఒడిశాలోని కాశీనగర్, పర్లాఖిమి డి, గుణుపూర్, హడ్డుబంగి నుంచి కూడా జనాలు ఈ బిర్యానీ కోసం ఇక్కడకు వస్తుంటారు. ఐదారొందల గడప ఉండే గ్రామానికి ప్రతి నిత్యం ప్రత్యేక వాహనాలతో వందలాది మంది వస్తుంటారు. వన భోజనాల సమయంలో అయితే ఈ బిర్యానీకి మరింత గిరాకీ ఉంటుంది. వివాహాలు, శుభ కార్యాలకు ఎంత మందికైనా వీరు వండి పెడతారు. వెంకటరావు తయారు చేసే బిర్యానీకి మంచి పేరు రావడంతో మరికొందరు కూడా గ్రామంలో బిర్యానీ సెంటర్లు ప్రారంభించారు. ఇక్కడా రుచి బాగుండడంతో అన్ని చోట్లా మంచి వ్యాపారం జరుగుతోంది. అన్ని చోట్లా బిర్యానీ తయారీకి వాడే సామగ్రినే వీరూ వాడతారు. తయారు చేసే పద్ధతి కూడా ఒకటే. కానీ ఇక్కడి వంట మాస్టర్ల హస్తవాసి బిర్యానీకి మంచి రుచిని అందిస్తోంది. నాణ్యమైన మసాలా దినుసులు, బాస్మతి బియ్యం తాజాగా ఉన్న మాంసం కొనుగోలు చేసి వెంటనే వంట చేయడం వల్ల బిర్యానీ రుచికరంగా ఉంటుందని వ్యాపారులు వెంకటరావు, రామస్వామి, రాంబాబు, సంగమ స్వామిలు తెలిపారు. కార్పొరేట్ హ్యాటల్స్‌కు మించిన రుచి దీని సొంతమైనా ఒక పార్సిల్ ధర మాత్రం ఇప్పటికీ రూ.120.

# శ్రీవారిని దర్శించుకున్న నటి కంగనా రౌనత్

తిరుపతి నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా తిరుమల శ్రీవారిని ప్రముఖ హీరోయిన్ కంగనా రనౌత్ దర్శించుకున్నారు. ఈ వేకువజామున రెండు గంటలకు వి.ఐ.పి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం రంగనాయకుల మండపంలో కంగనా రనౌత్ కు వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా.. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు..

# తిరుమలలో ప్రముఖులు

తిరుపతి నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ నటుడు సాయికుమార్ దర్శించుకున్నారు.. ఈ వేకువజామున రెండు గంటలకు వి.ఐ.పి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వాదం అందించగా.. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. ఈ సందర్భంగా ఆలయం వెలుపలకు వచ్చిన నటుడు సాయికుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్ళుగా టెన్షన్ లోనే ఉన్నామని ప్రముఖ సినీనటుడు సాయి కుమార్ అన్నారు. ఒమిక్రాన్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఈసంవత్సరం తనకు ముఖ్యమైన సంవత్సరమని, మేకప్ వేసుకుని 50యేళ్ళు పూర్తవుతోందన్నారు.. ప్రస్తుతం ప్రభుదేవా, ధనుష్, నానిలతో సినిమాలు చేస్తున్నానని చెప్పారు. నిర్మాతల్లో చిన్న కఫ్యూషన్ ఉందని, ప్రస్తుత పరిస్థితులలో ఐక్యంగా అందరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం నియమించిన కమిటీతో సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం ఉందన్నారు..

# భార్యను అంతమొందించిన భర్త

చిత్తూరుజనవరి 1, (న్యూస్ పల్స్) పెద్దల సమక్షంలో అగ్నిసాక్షిగా ఇద్దరు ఒక్కటయ్యారు. ఎంతో అన్యోన్యంగా సాగుతున్న దాంపత్య జీవితంలో అనుమానాలు చిచ్చురేపాయి. కట్టుకున్న భార్యనే అంతమొందించాడు ఓ కసాయి భర్త. అత్యంత కిరాతకంగా కత్తితో పొడిచి కడతేర్చేశాడు. ఈ ఘటన చిత్తూరు జిల్లాలో చోటు చేసుకుంది.పీలేరు మండలం బండ్లవంకకు ఎం.రాజశేఖర్ నాయక్ (30), ఎర్రగుంటపల్లి పంచాయతీ ముదుపుల వేములవారిపల్లికి చెందిన రోజా (27)తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి తొమ్మిదేళ్ల కుమార్తె షాలిని, ఐదేళ్ల కుమారుడు చేతన్ నాయక్ సంతానం. అన్యోన్యంగా సాగిన వీరి సంసార జీవితంలో అనుకోకుండా అనుమానాలు పుట్టుకొచ్చాయి. దీంతో తరచూ ఇరువురూ గొడవ పడేవారని తెలిసింది. ఈ నేపథ్యంలో రోజా తన పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య రోజా దగ్గరకు భర్త నానూ నాయక్ వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేనిది చూసి.. ఆమెను విచక్షణా రహితంగా కత్తితో పొడిచి అంతమొందించాడు. అనంతరం పీలేరు పోలీసు స్టేషన్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడిపై పీలేరు పోలీసు స్టేషనులో ఇదివరకే ఒక ఎర్రచందనం స్మగ్లింగ్ కేసు, భర్త వేధింపులు భరించలేక భార్య రోజా పెట్టిన మరో రెండు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# జనవరి నెల వచ్చింది జాబ్ క్యాలెండర్ ఏది

## టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

విశాఖ విశాఖలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరుద్యోగులను జగన్ రెడ్డి ప్రభుత్వం రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఇస్తానని పాదయాత్రలో మాట ఇచ్చి మడమ త్రిప్పి మోసం చేశారని, నిరుద్యోగుల హక్కులను జగన్ రెడ్డి ప్రభుత్వం కాలరాస్తూ ఉందని ఇప్పటికైనా మా చెవిలో పువ్వులు పెట్టొద్దంటూ విశాఖపట్నంలో ఏపీ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. వి.ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కూడా విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా విద్యార్థి నిరుద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, ప్రతి సంవత్సరం జనవరి నెలలో కొత్త జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేస్తానని అధికారంలోకి వచ్చి, ఇప్పటికి మూడు జనవరి నెలలు వచ్చినా కానీ, ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా లేవంటూ నిరుద్యోగుల చెవిలో పూలు పెడుతున్నారని , ఇకనైనా నిరుద్యోగులు చెవుల్లో పూలు పెట్టడం మానేసి జాబ్ క్యాలెండర్ ను తక్షణమే విడుదల చేయాలని, కోటి ఆశలతో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పోటీపరీక్షలకు ప్రిపేరవుతున్న నిరుద్యోగుల జీవితాలలో కొత్త సంవత్సరంలోనైనా వెలుగులు నింపేలా జగన్మోహన్ రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించాము. జాబ్ క్యాలెండర్ను విడుదల చేయకపోతే ఏపీ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు కార్యాచరణ చేపడతామని, నిరుద్యోగులు అందరితో కలిసి జగన్ రెడ్డి ప్రభుత్వానికి గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్, ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, విశాఖ పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రతన్ కాంత్, టీఎన్ఎస్ఎఫ్ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జోష్ యాదవ్, భీమిలి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కిషోర్, విశాఖ సౌత్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు జయంత్, విశాఖ టిఎన్ఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ అవినాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనెల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# చెడి పోయిన రాజకీయాల మధ్య పాలన


గుంటూరు, జనవరి 1, (న్యూస్ పల్స్)కరోనా మహమ్మారి కారణంగా రాష్ట్ర ఆదాయానికి భారీగా గండిపడ్డా, సామాన్యుల కష్టాలే ఎక్కువని భావించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. సంక్షోభంలో పేదలను గట్టెక్కించారు. ముందుగా ప్రకటించిన సంక్షేమ క్యాలెండర్‌ను అనుసరిస్తూ మాట ప్రకారం పథకాలను అమలు చేశారు. కరోనా సెకండ్ వేవ్ ఉధృతిలోనూ రైతులతో పాటు అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని సీఎం అన్నారు. వైఎస్ఆర్ ఫించన్ కానుక పథకం కింద వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు తదితరులకు రూ.250 పింఛన్ పెంపు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఇవాళ ప్రారంభించారు.ఏ సమాజం అయినా చీకటి నుంచి వెలుగులోకి రావాలని, అభివృద్ధి చెందాలని కోరుకుటుందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. ఏ కుటుంబం అయినా నిన్నటికంటే భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటారని, ప్రజల బాగోగులు చూసే ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటారని ఆయన అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. శనివారం గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో వృద్ధాప్య పెన్షన్‌ను 2,500 రూపాయలకు పెంచుతూ ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతిఒక్క హామీని తాము నెరవేర్చే?oదుకు ప్రయత్నిస్తున్నామని సీఎం తెలిపారు. అధికారంలోకి రాగానే తొలి సంతకం పెన్షన్‌పైనే చేశానని సీఎం అన్నారు. మంచి చేస్తుంటే విమర్శించేవారు కూడా ఉంటారని ఆయన అన్నారు.అలాంటి విమర్శలకు ప్రజలే సమాదానం చెప్పాలని ఆయన సూచించారు.చెడి పోయిన రాజకీయాల మధ్య పాలన చేస్తున్నామని, రాజకీయ స్వార్థంతో ప్రతి విషయంలో అడ్డుతగులుతున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మండిపడ్డారు. ఈ ఏడాదిలోనైనా పేదలకు చేస్తున్న మంచికి అడ్డుతగలవద్దన్న జ్ఞానం ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మంచి చేయలేని పార్టీలు,నాయకులు విమర్శిస్తున్నారని సీఎం జగన్ మండిపడ్డారు. ఇంగ్లీష్ మీడియం వద్దని అడ్డుకున్నారన్న సీఎం.. పేదలకు ఆస్తిని పంచి పెడుతుంటే కోర్టులకి వెళ్లి స్టేలు తీసుకొచ్చారన్నారు. అమరావతి రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని అంటే కులాల మధ్య మార్పులు చేర్పులు వస్తాయని కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. ఓటిఎస్ ను ఇస్తామంటే జీర్ణించుకోలేక పోతున్న ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారన్నారు.

అందుబాటు రేటుకు వినోదం అందివ్వాలని నిర్ణయం చేస్తే వ్యతిరేకిస్తున్నారు.వృద్ధాప్య ఫించన్ పథకం ద్వారా రాష్ట్రంలో 62 లక్షల కుటుంబాలకు మేలు జరుగుతోందన్నారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ ఇస్తున్న మొత్తం, ఎక్కువ సంఖ్యలో పెన్షన్లు ఇచ్చే రాష్ట్రం మనదేనని జగన్ వెల్లడించారు. గత ప్రభుత్వం 39 లక్షల మందికే పెన్షన్ ఇచ్చిందన్నారు. న్మభూమి కమిటీ సభ్యులే పెన్షనర్లను ఎంపిక చేసేవారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ల సంఖ్య పెంచామని తెలిపారు. కుల, మత, రాజకీయాలకతీతంగా పెన్షన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెలలో కొత్తగా 1.51 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నెలకు నాలుగు వందల కోట్ల రూపాయల మాత్రమే ఫింఛన్ పై గత ప్రభుత్వం ఖర్చు చేసింది. కరోనా కష్టకాలంలో కూడా పేదవాడికి తోడుగా ఉండాలని ఫించన్ రూపంలో రూ.40 వేల కోట్లు ఖర్చు చేసామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫింఛన్లకు కోటాలు, కోతలు లేవని స్పష్టం చేసిన సీఎం.. లంచాలకు, వివక్షకు, బ్రోకర్లకు, దళారులకు చోటు లేకుండా ఫింఛన్లు ఇస్తున్నామన్నారు.

# వెంకటాద్రిపై అలజడి రేపిన ఏసీ శాంతి

పెందుర్తి ఉత్తరాంధ్ర తిరుపతిగా ప్రఖ్యాతిగాంచిన పెందుర్తి వెంకటాద్రిపై దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే. శాంతి నూతన సంవత్సరం రోజున అలజడి రేపారు. హైందవ సంప్రదాయానికి వ్యతిరేకంగా భక్తుల పైన అర్చకులు పైన పెద్ద పెద్ద కేకలు వేస్తూ చిందులేశారు. భక్తులు ఎదురు తిరగడంతో అసహనంతో వెనుదిరిగారు. రోజు వందల్లో వచ్చే భక్తులు, నూతన సంవత్సరం, శనివారం కలిసి రావడంతో 20 వేల మందికి పైగా భక్తులు స్వామి దర్శనానికి వచ్చారు. దీంతో వెంకటాద్రి భక్తులతో కిక్కిరిసిపోయింది. ప్రసాదం పంపిణీ వద్ద భక్తుల రద్దీ భారీగా పెరిగింది. కింద నుండి కొండపై వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఆ సమయంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే. శాంతి అక్కడికి వస్తూ ట్రాఫిక్ లో చిక్కుకుపోయారు. కొంత దూరం నడిచి కొండపైకి చేరుకున్న ఏసి శాంతి అనూహ్యంగా ప్రధానార్చకుడు రామానుజంపై ఆగ్రహంతో రగిలిపోయారు. ప్రసాదం పంపిణీ సక్రమంగా లేదని, ఏర్పాట్లు సరిగా లేవంటూ పరుష పదజాలంతో ఏకవచనంతో దుర్భాషలాడుతూ చిందులేశారు. ఆమె వ్యవహార శైలిపై ఆగ్రహోదగ్రులైన భక్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఏసీని నిలదీశారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఎంతో కష్టపడి వెంకటాద్రిని శక్తివంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దిన అర్చకుడు రామానుజంను దూషించడం దారుణమని, వెంటనే క్షమాపణ చెప్పాలని మహిళా భక్తులు డిమాండ్ చేశారు. హిందూ సంస్కృతిని మలిన పరిచేలా ఏసీ శాంతి వ్యవహరించారని మండిపడ్డారు. ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భక్తులు ఆవేదనపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా అసహనం తో అక్కడి నుండి వెళ్ళిపోయారు

# మాతా వైష్ణో దేవి దేవాలయం వద్ద తొక్కిసలాటలో 12 మంది దుర్మరణం



న్యూఢిల్లీ జనవరి 1 జమ్మూ-కశ్మీరులోని మాతా వైష్ణో దేవి దేవాలయం వద్ద శనివారం జరిగిన తొక్కిసలాటలో 12 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీగ్ర్భాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుర్ఘటనలో గాయపడిన 13 మంది వేగంగా కోలుకోవాలని ప్రార్థించారు. రాహుల్ గాంధీ శనివారం ఇచ్చిన ట్వీట్‌లో, "మాతా వైష్ణో దేవి దేవాలయం వద్ద జరిగిన తొక్కిసలాట చాలా

## కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీగ్ర్భాంతి

విచారకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. మాతా వైష్ణో దేవి దేవాలయానికి శనివారం ఉదయం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అకస్మాత్తుగా తొక్కిసలాట జరగడంతో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడినవారిని నారాయణ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయిస్తున్నారు. జమ్మూ-కశ్మీరు డీజీపీ దిల్‌బాగ్ సింగ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ, శుక్రవారం-శనివారం రాత్రి 2.45 గంటలకు ఈ దుర్ఘటన జరిగిందన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కొందరు వ్యక్తులు వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి అదుపు తప్పినట్లు తెలుస్తోందన్నారు. వాగ్వాదానికి దిగినవారు ఒకరినొకరు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగినట్లు తెలిసిందన్నారు. ఈ దుర్ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీగ్ర్భాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి రూ.2 లక్షలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. గాయపడినవారికి రూ.50,000 చొప్పున సాయం ప్రకటించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఈ దుర్ఘటనపైగ్ర్భాంతి వ్యక్తం చేశారు.

# మావోయిస్టుల భారీ డంపు స్వాధీనం

విశాఖపట్నం జనవరి 1, (న్యూస్ పల్స్)ఆంధ్ర ? ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టులకు చెందిన భారీ దంప్న ఒడిశా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో ఏవోబీలో పోలీసులు స్వాధీనం చేసుకున్న దంప్లలో పెద్ద ఎత్తున పేలుడు సామాగ్రీ దొరకడం ఇదే మొదటిసారి. పోలీసులు స్వాధీనం చేసుకున్న డంప్లలో ఈ వారంలో ఇది రెండోదిపోలీసులకు అందిన కచ్చితమైన సమాచారం ఆధారంగా మల్కన్గిరి పోలీసులు మరియు బీఎస్ఎఫ్ బలగాలు గాలింపు చర్యలను కటాఫ్ ఏరియాలోని జొడాంబో పంచాయతీ పరిధిలోని అటవీప్రాంతంలో నిర్వహించారు. జంత్రి పంచాయతీ పరిధిలోని తాబేరు మరియు అర్లింగపాడు గ్రామల సరిహద్దుల్లో అటవీప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు భారీగా మావోయిస్టు దంపు లభించింది. ఐఈడీ బాంబులతో సహా పెద్ద సంఖ్యలో ఆయుధ సామగ్రి పట్టులబడినట్లు మల్కాన్ గిరి పోలీసులు పేర్కొన్నారు.ఇక్కడ ప్రధానంగా అక్రమ ఆయుధాల తయారీ, భారీ బాంబులు, మందుపాతరలను లను మావోయిస్టులు తయారు చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. రాబడిన సమాచారం మేరకు గాలింపులు చేపట్టగా ఈక్రమంలో ఈ భారీ డంప్ ను పోలీసులు గుర్తించారు. ఇందులో ఆరు ఐఈడీ టిఫిన్ బాంబులు, రెండు ప్రెషర్ ఐఈడీలు, కోడెక్స్ వైర్ ఒక మీటరు, 7.62 బాల్ ఆమ్యునేషన్లు రెండు, ఒక ఇన్సాస్ మ్యాగజైన్, ఒక ఐఈడీ మెకానిజం,ఒక జత బూట్లు, ఒక జత మావోయిస్టు యూనిఫాం, ఒక హావర్సాక్, ఒక కిట్ బ్యాగ్, ఒక 9 వోల్ట్ బ్యాటరీ, ఒక 3 వోల్ట్ బ్యాటరీ, మావోయిస్టు విప్లవ సాహిత్యం.. ఇతర సామాగ్రిని భద్రత సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ప్రధానంగా ఆయుధాలు తయారు చేసేందుకు, మరమ్మతులు చేసుకునేందుకు ఈ డంప్ ను మావోయిస్టులు ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ పేలుడు పదార్థాలను స్థానిక ప్రజలు, భద్రతా బలగాలపై ప్రయోగించేందుకు మావోయిస్టులు వ్యవహారచన చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈమధ్యకాలంలో మావోయిస్టుల కార్యకలాపాలకు సంబంధించి భద్రత దళాలు ఛేదించిన అతిపెద్ద లక్ష్యం ఇదేనని మల్కాన్ గిరి పోలీసులు పేర్కొన్నారు

# నకిలీ కరెన్సీ ముఠా ఆరెస్టు

విశాఖపట్నం జనవరి 1, (న్యూస్ పల్స్) విశాఖలో గుట్టుగా నకిలీ కరెన్సీ చలా మణి చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ముఠా సభ్యుల నుంచి 7.2 లక్షలు నగదుతో పాటు 100,200,500 రూపాయల నకి లీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు.ఫేక్ కరెన్సీ చలామణి చేస్తున్న రాజన్ విష్ణు,ఈశ్వర్ ఇద్దరు స్నేహితులు.ఎం వి పీ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ కరెన్సీ ని నిజమైన కరెన్సీ గా చెలామ ణి చేస్తూ ఉండగా పోలీసుల సమాచా రం అందింది.దీంతో పోలీసులు చేరు కొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నా రు.రాజాన్ విష్ణుకు ఒడిశా లో దొంగ నోట్ల చలామణి చేసే వ్యక్తితో ఉన్న పరిచయంతో ఈశ్వర్ రావు నుండి 3లక్షల నిజమైన కరెన్సీ తీసుకున్నా రు.తన వద్ద ఉన్న 9 లక్షల నకిలీ కరెన్సీ తో పాటు మొత్తం 12 లక్ష లు సమకూర్చారు.ఇందులో 4 .7 లక్షలు మార్కెట్ లో నిజమైన కరెన్సీ గా చాలామణి చేశారు...మిగతా తన వద్ద ఉన్న నకిలీ కరెన్సీ ని చలామణి చేస్తూ ఉండగా పోలీసులకు పట్టు బడ్డారు. నిందితుల ఇద్దరిని రిమాండ్ కు తర లిం చారు..ఈ ముఠా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ద్వారక క్రైమ్ ఏ.సి.పి ఆర్.వి.వి.ఎస్.మూర్తి తెలిపారు.

# మద్యం రేట్లు తగ్గించాలి

విశాఖపట్నంజనవరి 1, (న్యూస్ పల్స్) ఏపీలో మద్యం ధరలు తగ్గించాలని బీజేపీ నేత విష్ణుకుమార్రాజు డిమాండ్ చేశారు. సినిమా టికెట్ ధరలు తగ్గించి మద్యం ధరలు పెంచడం ఏంటి? అని ప్రశ్నించారు. ఈ విషయంపై సోమువీర్రాజు వ్యాఖ్యలను పెడార్థాలు తీస్తున్నారని తప్పుబట్టారు. ఎక్కడా కనిపించని మద్యం బ్రాండ్స్ ఏపీలో ఉన్నాయన్నారు. కష్టపడి పనిచేసే వారినుంచి మద్యం పేరుతో జగన్ సర్కార్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. మద్యం బ్రాండ్స్ చాలా తక్కువ ధరకు కొనుగోలుచేసి... 10 రెట్లకు ఎక్కువ ధరకు అమ్ముతున్నారని విష్ణుకుమార్రాజు ఆరోపించారు.

# శ్రీవారిని దర్శించుకున్న వివిపిలు

తిరుపతి జనవరి 1, (న్యూస్ పల్స్) నూతన ఆంగ్ల సంవత్సరం కావడంతో తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ వేకువజామున రెండు గంటల సమయంలో వి.ఐ.పి విరామ సమయంలో జమ్ము కాశ్మీర్ లెఫ్ట్ నెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, సినీ దర్శకుడు అనిల్ రావిపూడి, రాష్ట్ర ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, గుజరాత్ మంత్రి జితేంద్ర చౌదరి, తమిళనాడు మంత్రి గాంధీలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం వీరికి రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా.. ఆలయ అధికారులు పట్టు వస్త్రాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు..

# అవకతవకలుగా ఓటర్ల జాబితా

గూడూరు జనవరి 1, (న్యూస్ పల్స్)అధికారుల వైఫల్యంతో వార్డులలో ఓటర్ల జాబితా సక్రమంగా లేదని ప్రతి వార్డుల్లో ఇతర వార్డు ఓటర్లను కలిపారని దీనివల్ల ఓటర్లు అయోమయానికి గురి అవుతారని అధికారులు వెంటనే తప్పులను సరి చేయాలని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. శనివారం గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రేడ్ వన్ మున్సిపాలిటీ గా మారిన గూడూరు మున్సిపాలిటీ వార్డులో ఓటర్ల జాబితా అవకతవకలు గా ఉందని 33 వ వార్డులో ఉన్న ఓటర్లను 11 లోకి 13 వ వార్డులో ఉన్న వారిని 26 వ వార్డు లోకి మార్చారని ప్రతి వార్డు లో చనిపోయిన ఊరు వదిలి వెళ్లిపోయిన వారి పేర్లు కూడా అలాగే ఉన్నాయని దీనిపై టిడిపి పార్టీ తరపున కమిషనర్కు వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోలేదని తెలిపారు నీ అవకతవకలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్నామని ఇప్పటికైనా అధికారులు సర్వే చేయించి మృతిచెందిన వారి పేర్లు తొలగించి నూతన జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో నాయకులు బిల్లు చెంచురామయ్య, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర రాజు, శ్రీనివాసులు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

# మాండ్ర శివానంద రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ అభిమానులు

నందికొట్కూర్ జనవరి 1, ( విభారె) నందికొట్కూరు నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందినటువంటి తెలుగుదేశం పార్టీ నీ అభిమానులు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి నందికొట్కూర్ ఇన్చార్జి మాండ్ర శివానంద రెడ్డికి ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నందికొట్కూరు నియోజకవర్గం లోని మిడుతూరు. పగిడ్యాల. పాములపాడు. నందికొట్కూర్. జూపాడు బంగ్లా మండలాలకు చెందినటువంటి మండల కన్వీనర్లు. తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచిన టువంటి సర్పంచులు. ఎంపీటీసీలు. అదే విధముగా వివిధ గ్రామాలకు చెందిన టువంటి తెలుగుదేశం పార్టీ అభిమానుల మధ్యన ఆల్లురు గ్రామంలోని మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరిగాయి. మరియు నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరు వెంకట్ నందికొట్కూరు. పాణ్యం. మజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు ఈ సందర్భంగా శివానందరెడ్డి. గౌరీ వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకోవడం చాల సంతోషకరమైన విషయమని వారు అన్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకుల కల త్వరలో నెరవేర సమయం ఆసన్న మౌవుతుందని.. జగన్మోహ(న్రెడ్డి మోసపూరిత పాలన మరియు రౌడీయిజం. చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి అని మాండ్ర శివానందరెడ్డి ఎద్దేవా చేశారు.. త్వరలోనే వైఎస్సార్ సిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు ఆసన్నమైనదని వారు అన్నారు. ఈ క్రమంలో నందికొట్కూర్ మార్కెట్ యార్డ్ మాజి చైర్మన్ గుండం రమణారెడ్డి.. ప్రాతకోట పలుచాని జనార్దన్ రెడ్డి. నందికొట్కూర్ టిడిపి కన్వీనర్ ఓబుల్ రెడ్డి. తెలుగు యువత అధ్యక్షులు మద్దిలేటి. తెలుగుదేశం పార్టీ అభిమానులు.. బోయ నరసింహ. నరసింహారెడ్డి. పగిడాల శేఖర్. ప్రాత కోట శేషు. చంద్రశ్. డీలర్ కర్ణ. తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు,నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తుగ్గలి జనవరి 1, ( విభారె) మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు కార్యకర్తలు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.మండల కేంద్రమైన తుగ్గలిలోని తుగ్గలి పోలీస్ స్టేషన్ నందు విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎస్.ఐ షామీర్ భాష తమ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.అదేవిధంగా మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు తమ గ్రామాల పరిధిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుగ్గలి ఎస్ఐ షామీర్ భాష మరియు జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు కఠిన ఆంక్షలను విధించారు. మండల అధికారులు ఎమ్మెల్యే శ్రీదేవి కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్హులైన వారందరికీ పింఛన్లు

### మాట నిలుపుకుంటున్న ముఖ్యమంత్రి
### కొత్త పింఛన్లు కొత్త సంబరాలు

కౌతాళం జనవరి 1, ( విభారె) ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఇవ్వడానికి వెనుకాడని నాయకులు ,మాట ఇచ్చి నిలుపుకుంటున్నా నాయకుడు ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కె సాధ్యం అని సర్పంచ్ శిల్పా రెడ్డి, గురునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలం పరిధిలోని బాపురం గ్రామంలో జనవరి సంబరాలు జరుపుకున్నారు. సచివాలయంలో గ్రామ పంచాయతీ గాను వచ్చిన 15 కొత్త పింఛన్లను 250 పెంపుతో 2500 రూ వైసీపీ సర్పంచ్ శిల్పా రెడ్డి, గుర్నాథ్ రెడ్డి చేతుల మీదగా పింఛన్లు పంపిణీ చేశారు. సచివాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సర్పంచ్ శిల్పా రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.పింఛన్లు మంజూరు అయిన లబ్ది దారులు సర్పంచ్ శిల్పా రెడ్డి,గురునాథ్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సౌభాగ్యమ్మ భర్త జైపాల్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


# మీకు తెలియకుండా మీరు చేసే ఈ పనులు మీ జీవితాన్ని పొడిగిస్తాయి... ఇలా కొనసాగించండి...



ప్రతి ఒక్కరికి ఎక్కువ కాలం జీవించాలనే కోరిక తప్పకుండా ఉంటుంది. జీవితంలోని ప్రతి క్షణాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి, జీవితాంతం వరకు మనం మన ప్రియమైనవారితో హృదయం కోరుకునే విధంగా ఎక్కువ సమయం గడపాలి. ఒక వ్యక్తి ఎంతకాలం జీవిస్తాడో ఎవరూ అంచనా వేయలేకపోయినా, ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించడం ద్వారా వారి ఆయుష్షును ఖచ్చితంగా పెంచుకోవచ్చు. రిజిస్టర్ చేసుకోండి,రూ.1000 విలువ చేసే అమెజాన్ వోచర్లు పొందండి ఆరోగ్యంగా ఉంటే ఎక్కువ కాలం జీవిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. దీర్ఘకాలిక అనారోగ్యం మరియు వయస్సు సంబంధిత వ్యాధులతో బాధపడే అవకాశాలు తగ్గుతాయి మరియు మీరు మీ జీవితాన్ని సంపూర్ణంగా జీవించగలరు. ప్రజలు తమ దీర్ఘాయువును పెంచుకోవడానికి అనేక ఆహారం మరియు వ్యాయామ విధానాలను కలిగి ఉంటారు. అయితే మీకు తెలియకుండా మీరు చేసే కొన్ని పనులు దీర్ఘాయువుకు సంబంధించినవి. అవి ఏమిటో మీరు ఈ పోస్ట్‌లో చూడవచ్చు. పర్వతంపై సమయం గడుపుతున్నారా పర్వతంపై సమయం గడుపుతున్నారా మీ బిజీ లైఫ్‌స్టైల్‌కు దూరంగా కొంత సమయం కేటాయించి పర్వతాలలో గడపండి. అధిక ఎత్తులో గడిపే వ్యక్తులు ఇతరులకన్నా ఎక్కువ కాలం జీవిస్తారని అధ్యయనాలు చెబుతున్నాయి. వీరికి గుండెపోటు వచ్చే ప్రమాదం తక్కువ మరియు అరుదుగా గుండె సమస్యలు వస్తాయి. సహజ సౌందర్యం, స్వచ్ఛమైన గాలి మరియు మంచినీరు మీ జీవితానికి చాలా సంవత్సరాలు జోడించాయి. అంతేకాకుండా, పర్వతాలలో నివసించడం అనేది మరింత శారీరక శ్రమను సూచిస్తుంది, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి మంచిది. శీతాకాలంలో మీ పిల్లల రోగనిరోధక శక్తిని పెంచడానికి ఈ 9 ఆహారాలను మీ ఆహారంలో చేర్చండి!శీతాకాలంలో మీ పిల్లల రోగనిరోధక శక్తిని పెంచడానికి ఈ 9 ఆహారాలను మీ ఆహారంలో చేర్చండి! సామాజికంగా ఉండటం సామాజికంగా ఉండటం ఇతరులతో సాంఘికం చేయడం నిజంగా ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండటానికి సహాయపడుతుంది. ప్రియమైనవారితో సమయం గడపడం వల్ల మీ మనస్సు చురుకుగా ఉంటుంది మరియు అభిజ్ఞా ఉద్దీపనను ప్రేరేపిస్తుంది. ఒంటరిగా ఎక్కువ సమయం గడపడానికి ఇష్టపడే వారి కంటే ఇతరులతో సాంఘికంగా ఉండే వ్యక్తులకు దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం తక్కువ. కాబట్టి బయటకు వెళ్లి ప్రణాళికలు వేసుకోండి మరియు మీ జీవితాన్ని ఆనందించండి. మధుమేహ వ్యాధిగ్రస్తులు! ఈ పండు మరియు దాని ఆకు మీ రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుందా? లేదా?మధుమేహ వ్యాధిగ్రస్తులు! ఈ పండు మరియు దాని ఆకు మీ రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుందా? లేదా? లైంగిక సంపర్కం లైంగిక సంపర్కం మీ ఉద్వేగం మరియు ఆయుర్దాయం పరస్పరం సంబంధం కలిగి ఉంటాయి. అంటే, మీరు ఎంత గరిష్ట స్థాయికి చేరుకున్నారో, ఎక్కువ కాలం జీవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. భాగస్వామితో హస్తప్రయోగం లేదా భావప్రాప్తి, రెండూ మీ ఆరోగ్యానికి సమానంగా ప్రయోజనకరంగా ఉంటాయి. అంతే కాదు, సెక్స్ లేదా హస్త ప్రయోగం చేసుకోవడం మానసిక ఆరోగ్యానికి కూడా మంచిది. ఇది ఒత్తిడిని తగ్గించి సంతోషంగా ఉంచడంలో సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీ వేడి నీటి ట్యాంక్ ఉపయోగించవచ్చా? అబార్షన్ చేయడం సాధ్యమేనా?గర్భిణీ స్త్రీ వేడి నీటి ట్యాంక్ ఉపయోగించవచ్చా? అబార్షన్ చేయడం సాధ్యమేనా? అతిగా నవ్వడం అతిగా నవ్వడం మీ ముఖంలో కఠినమైన మరియు తీవ్రమైన రూపం మీ పనిని చేయడానికి మీకు సహాయం చేస్తుంది, కానీ మీరు ఎక్కువ కాలం జీవించాలనుకుంటే, మరింత చిరునవ్వుతో ప్రయత్నించండి. నవ్వు ఒత్తిడిని తగ్గిస్తుంది, ఇది చివరికి కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుంది మరియు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కార్టిసాల్ రక్తపోటును పెంచుతుంది మరియు గుండె సమస్యలకు దారితీస్తుంది. నవ్వు అధిక రక్తపోటును తగ్గిస్తుంది మరియు ఎండార్ఫిన్‌లను పెంచుతుంది. స్పాంజ్‌లతో ఫ్లాసింగ్ చేయడం వల్ల ఎక్కువ కాలం మరియు ఆరోగ్యంగా జీవించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.

# జేఈఈ మెయిన్ పరీక్షలు మార్చికి వాయిదా..?

న్యూఢిల్లీ: జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ అయిన జేఈఈ మెయిన్-2022 పరీక్షలు ఫిబ్రవరి నుంచి మార్చికి వాయిదా పడే అవకాశం ఉంది. ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పరీక్షలు వాయిదా పడవచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కోవిడ్ మహమ్మారి కారణంగా గత ఏడాది



నాలుగు విడతలు పరీక్షలు నిర్వహించిన తరహాలోనే జేఈఈ-2022 పరీక్షలను కూడా మార్చి, ఏప్రిల్, మే, జూన్‌లలో నిర్వహిస్తారని, తేదీలను త్వరలోనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటిస్తుందని ఆ వర్గాలు చెప్పాయి.గత ఏడాది తరహాలోనే నాలుగు సెషన్ల జేఈఈ మెయిన్ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించాలని ఇప్పటికే పలువురు ఇంజనీరింగ్ యాస్పిరెంట్లు డిమాండ్ చేస్తున్నారు. ఈసారి జేఈఈ మెయిన్‌కు సంబంధించి ఈసారి మరిన్ని వెసులుబాట్లను ఎన్‌టీఏ కలిపించవచ్చని చెబుతున్నారు. పరీక్షల్లో విద్యార్థుల ఇంటర్నల్ చాయెసెస్‌కు అవకాశం ఉండొచ్చని అంటున్నారు. గత ఏడాదిలాగే తమకు నాలుగు విడతల (ఫోర్ అటమ్ట్) ప్రొవిజన్ కల్పించాలని పలు కాలేజీల విద్యార్థుల డిమాండ్‌గా ఉంది. గత ఏడాది తాము కొన్ని సమస్యలు ఎదుర్కొన్నందునన ఈసారి పరీక్షల్లో కూడా ఈ వెసులుబాటు ఉండాలని సోషల్ మీడియా పోస్టుల్లో విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సుక్కు దేవి ఊరమాస్ లెక్కలు.. 20 రోజుల్లో 100 మిలియన్స్



సుకుమార్.. దేవి శ్రీ ప్రసాద్ ల కాంబోలో వచ్చిన సినిమాలన్నీ కూడా మ్యూజికల్ హిట్ ను దక్కించుకున్నాయి. వీరిద్దరి కాంబోలో వచ్చిన ఐటెం సాంగ్స్ ఎంతటి పాపులర్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ అంటే అమలాపురం మొదలుకుని రింగ రింగా.. మొన్న వచ్చిన ఊ అంటావా మావ ఊఊ అంటావా మావ వరకు అన్ని కూడా సూపర్ హిట్ అయ్యాయి. గతంలో వచ్చిన ఐటెం సాంగ్స్ తో పోల్చితే ఊ అంటావా మావ పాట మరో రేంజ్ సక్సెస్ అనుకోవచ్చు. పుష్ప సినిమాకు ఉన్న బజ్.. అల్లు అర్జున్ మాస్ లు.. సమంత ఈ పాటను చేయడం ఎప్పటిలాగే దేవి తో సుకుమార్ మాస్ ట్యూన్ చేయడం వంటి కారణాలతో ఊ అంటావా మావ సాంగ్ మాస్ లో ఊర మాస్ రెస్పాన్స్ ను దక్కించుకుంది.కేవలం 20 రోజుల్లోనే ఏకంగా 100 మిలియన్ల వ్యూస్ ను ఈ పాట దక్కించుకుంది. రోజుకు అయిదు మిలియన్ ల ప్లేస్ కేవలం యూట్యూబ్ లోనే ఈ పాట దక్కించుకుంది అంటే ఏ స్థాయిలో ఈ పాట జనాలను ఆకట్టుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. యూట్యూబ్ లో కాకుండా ఇతర మ్యూజిక్ ప్లాట్ ఫామ్స్ పై వంద మిలియన్ ల ప్లే స్ ఎప్పుడో పూర్తి చేసుకుని ఉంటుంది. బన్నీ గత చిత్రం అల వైకుంఠపురంలోని పాటలు కూడా సూపర్ హిట్ అయ్యి బిలియన్ వ్యూస్ ను దక్కించుకున్నాయి. ఇప్పుడు ఈ పాట జోరు చూస్తుంటే కొన్ని వారాల్లోనే బిలియన్ వ్యూస్ ను దక్కించుకోవడం ఖాయంగా ఉంది. సినిమా విడుదల తర్వాత పాటకు మరింత సూపర్ రెస్పాన్స్ దక్కింది.ఈ పాటను మంగ్లీ సోదరి అయిన ఇంద్రవతి చౌహాన్ పాడింది. కేవలం తెలుగు వర్షన్ మాత్రమే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈ పాట ట్రెండ్ అవుతుంది. అక్కడ కూడా మిలియన్స్ కొద్ది వ్యూస్ ను దక్కించుకుంటుంది. ఈ పాట కన్నడ వర్షన్ ను మంగ్లీ పాడటం జరిగింది. మొత్తానికి ఈ పాట వల్ల సినిమా కు మంచి హైప్ రావడంతో పాటు సినిమా లో ఈ పాటతో అల్లు అర్జున్ మరింతగా ఎలివేట్ అయ్యాడు. సమంత వేసిన మాస్ స్టెప్పులు.. దేవి శ్రీ అందించిన మాస్ బీట్స్.. సుకుమార్ తీసిన మాస్ టేకింగ్ అంతా కలిపి ఈ పాటను అమాంతం ఆకాశంలో పెట్టాయి. ఏడాది చివర్లో వచ్చినా కూడా యూట్యూబ్ గ్లోబల్ రేటింగ్స్ లో ఏకంగా నెం.1 స్థానంలో నిలిచింది అంటే ఈ పాట ఏ స్థాయిలో జనాల్లోకి వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు.అఫిషియల్ యూట్యూబ్ ఛానల్ లో ఇప్పటి వరకు 102 మిలియన్ వ్యూస్ ను దక్కించుకుంది. ఇక ఈ పాటకు కవర్ వీడియోలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. కవర్ వీడియోల వ్యూస్ ఖచ్చితంగా పాతిక మిలియన్ల వరకు ఉంటాయని విశ్లేషకుల అభిప్రాయం. మొత్తంగా ఈ పాట కేవలం యూట్యూబ్ లోనే 125 మిలియన్ ల వ్యూస్ ను అది కూడా 20 రోజుల్లోనే దక్కించుకుంది. పుష్ప సినిమా కూడా ఇదే స్థాయిలో భారీ వసూళ్లను దక్కించుకుంటుంది.

# 'అర్జున ఫల్గుణ' ఓటీటీ అప్డేట్

శ్రీ విష్ణు హీరోగా అమృత అయ్యర్ హీరోయిన్ గా రూపొందిన అర్జున ఫల్గుణ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా విడుదలకు ముందు నుండే సోషల్ మీడియాలో మంచి బజ్ ను క్రియేట్ చేయడంలో సఫలం అయ్యింది. కనుక ఈ సినిమా విడుదల కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురు చూశారు. ఇక ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ గురించిన విషయం ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. ఈమధ్య కాలంలో చిన్న సినిమా




అయినా పెద్ద సినిమా అయినా కూడా ఓటీటీ లో మంచి బిజినెస్ చేస్తుంది.అర్జున ఫల్గుణ సినిమాకు వచ్చిన బజ్ నేపథ్యంలో ప్రముఖ ఓటీటీ లు ఈ సినిమాను కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చాయి అంటూ వార్తలు వస్తున్నాయి. అందులో అమెజాన్ వారికి ఈ సినిమా ఓటీటీ రైట్స్ ను ఇచ్చినట్లుగా సమాచారం అందుతోంది. శ్రీ విష్ణు నటించిన ఈ సినిమా ను ఓటీటీ లో ఎప్పుడు స్ట్రీమింగ్ చేసే విషయమై క్లారిటీ లేదు. కాని ఈమధ్య కాలంలో ఎక్కువ శాతం సినిమాలు థియేటర్ రిలీజ్ అయిన తర్వాత నాలుగు వారాలకు అంటే సరిగ్గా నెల రోజులు కూడా తిరగకుండానే ఓటీటీ లో స్ట్రీమింగ్ అవుతున్నాయి. కనుక ఈ సినిమా కూడా ఖచ్చితంగా అదే తరహా లో వస్తుందని కొందరు అంటున్నారు. మరి అఫిషియల్ అనౌన్స్మెంట్ మాత్రం రావాల్సి ఉంది.శ్రీ విష్ణు కథల ఎంపిక విషయంలో చాలా ఆచి తూచి వ్యవహరిస్తూ ఉంటాడు. తనను తాను హీరోగా ఎలివేట్ చేసుకోవడం కు కాకుండా ఒక మంచి సినిమా చేయాలనే ఉద్దేశ్యంతో ఆయన కథలను ఎంపిక చేసుకుంటూ ఉంటాడు అనేది ఒక టాక్ ఉంది. కనుక అర్జున ఫల్గుణ కూడా అదే తరహా లో ఉంటుందని అంతా నమ్మకంగా ఉన్నారు. సినిమా విడుదల నేపథ్యంలో యూనిట్ సభ్యులు పెద్ద ఎత్తున ప్రమోషన్స్ నిర్వహించారు. వచ్చే వారంలో ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల ఉంది. కనుక ఈ వారం రోజుల్లోనే సాధ్యం అయినంతగా ఈ సినిమా వసూళ్లు చేయాల్సి ఉంటుంది. ఆర్ ఆర్ ఆర్ వచ్చిన తర్వాత ఈ సినిమా ను జనాలు పట్టించుకోవడం కష్టమే.

# సమంత బాలీవుడ్ ప్లానింగ్ మామూలుగా లేదే?



నాగచైతన్యతో విడాకుల తర్వాత సమంత వేగం మరింత పుంజుకున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ తో పాటు...బాలవుడ్ లోనూ సినిమాలు చేస్తోందని జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే తెలుగు సినిమాల కమిట్ మెంట్ గురించి క్లారిటీ ఉందిగానీ..బాలీవుడ్ లో ఏఏ సినిమాలు చేస్తుంది? అన్న దానిపై మాత్రం అస్పష్టతే ఉంది. తాజాగా సమంత మాటల్ని బట్టి ఆమె కమిటె మెంట్ ఏ స్థాయిలో ఉంటుందో అర్థమవుతోంది. సమంత ఇప్పటివరకూ కేవలం దక్షిణాది చిత్రాలపైనే మనసు పెట్టి పనిచేసింది. దీనిలో భాగంగానే తెలుగు..తమిళ్ లో ఎన్నో సినిమాలు చేసింది. దాదాపు అగ్ర హీరోల అందరి సరసన నటించి తనకంటూ ఓ గుర్తింపు ను దక్కించుకుంది.అయితే గత రెండేళ్లలో నటిగా తనలో చాలా మార్పులు వచ్చాయని సమంత తెలిపింది. రెండు పడవల ప్రయాణం సరిగం?గా ఉండదనే భావనతోనే ఇన్నాళ్లు బాలీవుడ్ సినిమాలు చేయలేదని..ఇకపై మాత్రం ఏకాగ్రత అంతా హిందీ సినిమాలపైనే ఉంటుందని తెలిపింది. తాను ఎంపికలు ఇప్పటికీ రాంగ్ డెసిషన్ లో ఉన్నాయని.. అయితే వెండి తెరపై డీగ్లామర్ పాత్రలు పోషించడానికి మాత్రం ఎప్పుడు సిద్దంగా ఉండనని తెలిపింది. ఇప్పుడు కొత్త సవాళ్లను స్వీకరించడానికి రెడీగా ఉన్నాను. నామీద నాకు నమ్మకం ఉంది. ఒకేసారి చాలా విషయాల్లో మునిగిపోను. ఒక ఛాలెంజ్ లో విజయం సాధించిన తర్వాత మరో దాని గురించి ఆలోచిస్తాను.అందుకే హిందీ చిత్ర సీమలోకి అడుగు పెట్టడానికి ఇంత సమయం పట్టిందని సమంత తెలిపింది. మొత్తానికి సామ్ బాలవుడ్ ఎంట్రీ షురూ అయింది. అయితే ప్రాజెక్ట్ వివరాలు మాత్రం ఇంకా ప్రకటించలేదు. తాప్సీ నిర్మాణ సంస్థలో ఓ లేడీ ఓరియేంటెడ్ చిత్రం చేయబోతుందని టాక్ వినిపిస్తోంది. కానీ ఇంకా ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ధృవీకరించలేదు. అయితే సమంత బాలీవుడ్ లో 'ఏ మాయ చేసావే' రీమేక్ తో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. 'ఏక్ దీవానా తా' టైటిల్ తో దీన్ని మాతృకకు దర్శకత్వం వహించిన గౌతమ్ మీనన్ తెరకెక్కించారు

# అక్కడ ఒక్కసారి కూడా భారత్ టెస్టు ఓడలేదు.. వాళ్లిద్దరికీ సూపర్ రికార్డు.. కాబట్టి



సెంచూరియన్ నుంచి జొహన్నస్‌బర్గ్‌కు దూరం కేవలం 41 కిలోమీటర్లు. కానీ... ఈ ప్రయాణంలో టీమిండియా టెన్స్ట జట్టుకు దక్కిన మధురానుభూతులు మాత్రం వెలకట్టలేనివి. డిసెంబరు 30 వరకు సూపర్‌స్పోర్ట్ పార్కులో ఇంతవరకు ఏ ఆసియా జట్టు సాధించలేని ఘనతను తొలి టెస్టు విజయంతో అందుకుంది కోహ్లి సేన. తద్వారా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇప్పుడు రెండో టెస్టుకు వేదికైన వాండరర్స్‌కు పయనమైంది.

ఇక్కడ ఇంతవరకు టీమిండియా ఒక్క టెస్టు కూడా ఓడిపోకపోవడం విశేషం.జనవరి 3 నుంచి దక్షిణాఫ్రికా- భారత్ మధ్య రెండో టెస్టు ఆరంభం కానున్న సంగతి తెలిసిందే. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జొహన్నస్‌బర్గ్‌లో ఉన్న రికార్డును గనుక కొనసాగిస్తే సరికొత్త సృష్టించడం ఖాయం. సఫారీ గడ్డపై టెస్టు సిరీస్ గెలిచిన తొలి టీమిండియా సారథిగా విరాట్ కోహ్లి రికార్డులకెక్కుతాడు.

మరి వాండరర్స్‌లో టీమిండియా టెస్టు రికార్డు ఎలా ఉందంటే!

ఇప్పటివరకు ఈ మైదానంలో భారత్ ఐదు మ్యాచ్‌లు ఆడింది.

ఇందులో 2 టెస్టులు గెలవగా.. మూడింటిని డ్రా చేసుకుంది. ఒక్కటి కూడా ఓడిపోలేదు.

ప్రస్తుత హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, కోహ్లికి మంచి మంచి రికార్డు ఉంది. వీళ్లిద్దరికీ ఇది లక్కీ గ్రౌండ్ అని చెప్పవచ్చు.

1997 నాటి సిరీస్‌లో భాగంగా ద్రవిడ్ ఇక్కడ 148 పరుగులతో అద్భుతంగా రాణించాడు. అదే విధంగా 2006లో టీమిండియా కెప్టెన్‌గా ఇదే మైదానంలో మొట్టమొదటి టెస్టు విజయం నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. సదరు మ్యాచ్‌లో 123 పరుగులతో భారత్ జయకేతనం ఎగురవేసింది.?ఇక విరాట్ కోహ్లికి కూడా ఈ మైదానం ప్రత్యేకమే. సారథిగా 2018లో వాండరర్స్‌లో గెలుపుతోనే విదేశీ గడ్డమీద విజయపరంపర మొదలైంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**